


3 లో..

## కార్బన్‌ను తగ్గించడమే లక్ష్యం

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక




3 లో..

## సామ్‌సంగ్‌లో 200 మందిపై వేటు..!

తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి, శుక్రవారం 13-09-2024 సంపుటి : 15 సంచిక : 82, పేజీలు 12 వెల : 4/-



## కామ్రేడ్ సీతారాం ఏచూరి కన్నుమూత

న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి కన్నుమూశారు.. గత కొంత కాలంగా ఆయన అస్వస్థతో ఢిల్లీ లోని హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు.. నేడు ఆయన ఆరోగ్యం విషమించడతో మరణించారు.. ఆయన వయస్సు 73 సంవత్సరాలు.

# కేంద్ర పన్నుల్లో రాష్ట్రం వాటా పెంచండి

### మరోసారి గళం విప్పిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి

### కేరళలో రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం



తిరువనంతపురం :నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే పన్ను వాటాను పెంచాల్సిందేనని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి తన గళాన్ని వినిపించారు.. తిరువనంతపురం లో ఇవాళ జరిగిన 16వ ఆర్థిక సంఘం రాష్ట్ర ఆర్థిక మంత్రుల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రాలకు న్యాయమైన వాటాలో నిధులు అందడం లేదని దీర్ఘకాలంగా వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలతో పాటు పంజాబ్ అభిప్రాయాలను కూడా తెలుసుకునేందుకు కేరళ రాజధాని తిరువనంతపురం లో ఈ కాంక్లేవ్ నిర్వహించారు.

కేరళ సీఎం అధ్యక్షతన తమిళనాడు, కర్ణాటక, కేరళ, పంజాబ్, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. రాష్ట్రాలు వసూలు చేసి కేంద్రానికి అందిస్తున్న పన్నుల ఆదాయంలో తిరిగి రాష్ట్రాలకు 41 శాతం మాత్రమే అందుతుందని, దీన్ని కనీసంగా 50 శాతానికి పెంచాలని పలు రాష్ట్రాలు 16వ ఫైనాన్స్ కమిషన్‌కు నివేదించాయి. అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను 16వ ఫైనాన్స్ కమిషన్ సేకరిస్తున్నందున న్యాయమైన వాటాకోసం ఒత్తిడి పెంచేలా పలు రాష్ట్రాలు ఈ కాంక్లేవ్‌లో పాల్గొన్నాయి. దీనిలో పాల్గొన్న భట్టి కేంద్రం ఇప్పుడు ఇస్తున్న 41 శాతం వాటాను 50శాతానికి పెంచాల్సిందేనని డిమాండ్ చేశారు.. రాష్ట్రాల నుంచి ఎక్కువ ఆదాయం పొందుతూ, అదే రాష్ట్రాలకు కేంద్రం అతి తక్కువ నిధులు ఇస్తుందని భట్టి అన్నారు.



## ఉప ఎన్నికలు వచ్చే అవకాశమే లేదు..

- ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో ఢిల్లీలో భేటీ
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ
- రేవంత్ కు సంపూర్ణ సహకారం ఇస్తానన్న మహేష్

న్యూఢిల్లీ : నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఒకవేళ వచ్చినా కాంగ్రెస్ ఖాతాలోనే చేరుతాయని ఆయన తేల్చిచెప్పారు. ఢిల్లీలో ఏఐసీసీ చీఫ్ ఖర్గేను మహేష్ కుమార్ కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 60 ఏళ్ళు రాజకీయాల్లో ఉన్న మహానాయకుడు ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్నారని.. ఖర్గేను కలిసి ఆశీస్సులు తీసుకున్నానన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని కాంగ్రెస్ బలోపేతానికి పనిచేయాలని ఖర్గే సూచన చేశారన్నారు.వచ్చే ఎన్నికల్లో పార్టీకి మరిన్ని ఎక్కువ సీట్లు వచ్చేలా పని చేస్తామన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తామని చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ముఖ్యమంత్రి, పార్టీ పెద్దల చేతిలో ఉంటుందని అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మారిన ప్రతిసారి కొత్త కమిటీలు ఏర్పడతాయని అన్న మహేష్ కుమార్ కొత్త కమిటీల విషయంలో ఏఐసిసి పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేస్తూ కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.. పార్టీ ఫిరాయించిన అంశంలో హైకోర్టు నిర్ణయాన్ని గౌరవిస్తూనే.. న్యాయ ప్రత్యామ్నాయాలు చూస్తామన్నారు. రాజ్యాంగబద్ధంగా పార్టీ మార్పులపై నడచుకుంటామని చెప్పారు.



## కౌశిక్ ఇంటిపై రాళ్ల దాడి

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అరెస్ట్

వార్త 2లో

## ఇందిరమ్మ రాజ్యం అంటే.. ఎమ్మెల్యేలకు కూడా రక్షణ లేకపోవడమేనా?: కేటీఆర్

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఎమ్మెల్యేపై హత్యాయత్నామా అని ప్రశ్నించారు. మన రాష్ట్రం ఎటు పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్షన్, రౌడీ రాజకీయాలకు తెలంగాణను అడ్డాగా మార్చేస్తుంటే బాధగా ఉందన్నారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచి అరికెపూడి గాంధీ గూండాలతో దాడి చేయిస్తారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమ్మెల్యేలకు కూడా రక్షణ లేకపోవడమేనా అని నిలదీశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై న్యాయపరంగా పోరాడుతున్నందునే కౌశిక్ రెడ్డిని టార్గెట్ చేశారన్నారు. ఇది కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించిన దాడేనని ఆరోపించారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఇలాంటి ఉడుత ఊపుల దాడులకు బెదిరేది లేదని స్పష్టం చేశారు. ఇంతకు మించిన ప్రతిఘటన తప్పదంటూ కేటీఆర్ హెచ్చరించారు.





## ఇది వికృత చర్యే..

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండించిన హరీశ్ రావు

దాడులు చేయడమే ప్రజా పాలనా?
రేవంత్ అండతోనే దాడులు
దాడిని నిలువరించడంలో పోలీసుల వైఫల్యం
కౌశిక్ రెడ్డికి భారీ భద్రత కల్పించాలి..

వార్త 2లో

## ఖమ్మంలో కేంద్ర బృందం పర్యటన

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

ఖమ్మం నగరంలో కేంద్ర బృందం గురువారం ఉదయం పర్యటిస్తోంది. బొక్కల గడ్డ, జలగం నగర్, మోతీ నగర్, ప్రకాష్ నగర్, దంసలాపురం ప్రాంతాలలో కేంద్ర బృందం పర్యటించింది. మున్నేరు వరద కారణంగా నష్టపోయిన ఇళ్లను బృందం సభ్యులు పరిశీలించారు. రెండు బృందాలుగా మున్నేరు వరద ప్రాంతాలను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. నష్టపోయిన వరద బాధితులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉంటామని కేంద్ర బృందం హామీ ఇచ్చింది. జలగం నగర్ నుంచి కోదాడ కేంద్ర బృందం బయలుదేరింది. కేంద్ర బృందానికి వరదనష్టం వివరాలను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలియజేశారు.



## బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

కాంగ్రెస్ ప్రజా పాలనపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్... రేవంత్ రెడ్డి సేమ్ టు సేమ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 17పై సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చటం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారంటీలను డైవర్ట్ చేయటానికే హైడ్రా పేరుతో డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు.



## మళ్లీ అధికారంలోకి వస్తాం.. మీ తాట తీసుడే..

## కౌశిక్ రెడ్డి

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఐదేండ్ల తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పుడు పార్టీ మారిన నేతల సంగతి అప్పుడు చూస్తామని పేర్కొన్నారు.

## సీజేఐ ఇంట గణపతి పూజ..

### సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ : నీలగిరి వార్త ప్రతినిధి

దేశ వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సామాన్యులతో పాటు ప్రముఖులు కూడా గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తమ ఇళ్లలో ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నివాసంలోనూ గణపతి పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇక ఈ పూజలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. తమ నివాసానికి వచ్చిన ప్రధానికి సీజేఐ దంపతులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోదీ సంప్రదాయాన్ని అనుసరించారు. మహారాష్ట్ర సంప్రదాయ టోపీ, కుర్తాపైజామా ధరించి పూజలో పాల్గొన్నారు. ఈ పూజకు సంబంధించిన ఫొటోను మోదీ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. విఘ్నేశ్వరుడు మనందరికీ ఆనందం, శ్రేయస్సు, ఆరోగ్యాన్ని అనుగ్రహించాలని ప్రార్థించినట్లు తెలిపారు.



## ఇది వికృత చర్యే..

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండించిన హరీశ్ రావు**

**దాడులు చేయడమే ప్రజా పాలనా?**

**రేవంత్ అండతోనే దాడులు**

**దాడిని నిలువరించడంలో పోలీసుల వైపల్యం**

**కౌశిక్ రెడ్డికి భారీ భద్రత కల్పించాలి..**

సిద్దిపేట  నీలగిరి వార్త ప్రతినిధి

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడిని ఖండించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఇదేం ప్రజాస్వామ్యం, ఇదేం ప్రజాపాలన, ఇదేం ఇందిరమ్మ రాజ్యం అని సీరియస్ అయ్యారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడంతో పాటు, వారినే ఉసిగొల్పి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అంటూ మండిపడ్డారు.. కాంగ్రెస్ పార్టీ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

**రేవంత్ ప్రొద్బలంతోనే దాడి..**

సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే ఈ దాడి జరిగిందని, రేవంత్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాళ్లు, గుడ్లు, టమాటాలతో తమ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మంది మార్బలంతో వెళ్లి దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందన్నది సుస్పష్టం అవుతుందన్నారు.

**పోలీసుల వైఫల్యమే..**

ఇంటి మీదకు వస్తామని ప్రెస్ మీట్ లో ప్రకటించి, అనుచరులతో దాడి చేసినప్పటికీ నిలువరించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైందన్నారు. పట్టపగలు ప్రజాప్రతినిధి మీద జరిగిన ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## కొత్త పార్లమెంటులో టిడిపికి కార్యాలయం

**లోక్‌సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ**

న్యూఢిల్లీ,  నీలగిరి వార్త ప్రతినిధి

ఎన్డీయే ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగు దేశం పార్టీకి నూతన పార్లమెంటులో కొత్తగా కార్యాలయం కేటాయించారు. ప్రస్తుత లోక్‌సభలోని వివిధ పార్టీలకు పార్లమెంటరీ పార్టీ కార్యాలయాల కేటాయింపులో భాగంగా టీడీపీకి కేటాయింపు జరిగింది. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన పార్లమెంటు మొదటి అంతస్తులో తెలుగుదేశం పార్టీకి కార్యాలయం ఇచ్చినట్టు తెలిపింది. మొదటి అంతస్తులోని ఎఫ్09 నుంచి ఇకపై టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. నూతన పార్లమెంటు మొదటి అంతస్తులో ప్రధాని, కేంద్ర మంత్రుల కార్యాలయాలు ఉన్నాయి. గతంలో పాత పార్లమెంటులో (సంవిధాన్ సదన్) టీడీపీపీ కార్యాలయం ఉండేది. కాగా పాత పార్లమెంటు ప్రాంగణంలో ఇప్పటికీ కొనసాగుతున్న కార్యాలయాలలోనే ఇక ముందు కూడా కొనసాగేందుకు అనేక పార్టీల మొగ్గు చూపాయి. దీంతో ఆయా పార్లమెంటరీ పార్టీల విజ్ఞప్తి మేరకు బీజేపీ, కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, జనతాదళ్ యునైటెడ్ సహా పది పార్టీలకు ఆ కార్యాలయాలనే లోక్ సభ సెక్రటేరియట్ కేటాయించింది.

# కౌశిక్ ఇంటిపై రాళ్ల దాడి

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అరెస్ట్

హైదరాబాద్  నీలగిరి వార్త ప్రతినిధి

బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద రణరంగం వాతా వరణం నెలకొంది.. ఆయన ఇంటిపై పై రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు.. కాగా, ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, కౌశిక్ రెడ్డి సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణలో పొలిటికల్ హీట్ నెలకొంది. కొండాపూర్లోని కౌశిక్ ఇంటికి అరెకపూడి గాంధీ పెద్ద ఎత్తున తన అనుచరులతో బయల్దేరి వెళ్లారు.అంతకు ముందు గాంధీ ఇంటికి వెళ్లి బిఆర్ఎస్ కండువా కప్పుతానని ఇటీవల కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. దీనిపై అరెకపూడి గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. ఎన్నికల్లో గెలిపించకపోతే చనిపోతానని భయపెట్టి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డిలాంటి కోవర్టులకు తన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. తన ఇంటికి ఆయన రాకపోతే.. తానే ఆయన ఇంటికి వెళతానని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి ఇంటికి అరెకపూడి గాంధీ వెళ్లారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కొంతమంది అరెకపూడి అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటి గేటు ఎక్కి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. కౌశిక్ రెడ్డి ఇంటివద్ద తన అనుచరులతో కలిసి అరెకపూడి గాంధీ బైరాయించారు. పోలీసులు ఆయన్ను పంపించే ప్రయత్నం చేయగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డిని బయటకు పిలవాలని.. లేదంటే తననే లోపలికి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు, అరెకపూడి గాంధీ అనుచరుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. కొందరు అనుచరులు గేటు తోసుకుంటూ కౌశిక్ రెడ్డి ఇంట్లోకి ప్రవేశించారు. ఆయన ఇంటిపై పై రాళు ,, కోడిగుడ్లు, టమాటాలతో దాడి కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారు. పాడి ఇంట్లోకి అరికెపూడి గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు గేట్లు దూకి చొచ్చుకెళ్లారు. కౌశిక్ రెడ్డిపై రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారు. ఈ ఘటనలో కౌశిక్ ఇంటి కిటికీ గేట్లు ధ్వంసమయ్యాయి. గాంధీ అనుచరులను పోలీసులు అదుపు చేయలేకపోతున్నారు. పోలీసులు, గాంధీ అనుచరుల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలోనే గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు. అంతకుముందు అరెకపూడి గాంధీ మీడియాతో మాట్లాడుతూ, బిఆర్ ఎస్ లోకి వచ్చినప్పటి నుంచి కౌశిక్ రెడ్డి తీరు సరిగా లేదన్నారు. ఆయన తీరు వల్లే ఆ పార్టీ ఓటమి పాలైందని విమర్శించారు. ఆయన కోవర్టుగా వ్యవహరించారన్నారు. కౌశిక్ రెడ్డి వ్యక్తిత్వం తెలుసుకోకుండా బిఆర్ఎస్ లో స్థానం కల్పించారని మండిపడ్డారు. ఆయన ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

# మెడికల్ అడ్మిషన్లలో స్థానికత వ్యవహారం

## హైకోర్టు తీర్పుపై సుప్రీంలో ప్రభుత్వం పిటిషన్

న్యూఢిల్లీ,  నీలగిరి వార్త ప్రతినిధి

మెడికల్ అడ్మిషన్లకు స్థానికత వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తెలంగాణ శాశ్వత నివాసులు రాష్ట్రం బయట చదువుకున్నంత మాత్రాన స్థానిక రిజర్వేషన్ వర్తించదన్న ప్రభుత్వ నిబంధనను కొట్టివేస్తూ ఇటీవల తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణలో చదువుకోలేదన్న కారణంతో ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ నిరాకరించరాదని హైకోర్టు ఆదేశాల్లో పేర్కొంది. ఈ క్రమంలో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ కేసును వెంటనే విచారణకు స్వీకరించాలని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం వద్ద తెలంగాణ తరఫు న్యాయవాది మెన్షన్ చేశారు. త్వరగా విచారణకు తీసుకుంటామని సీజేఐ ధర్మాసనం వెల్లడించింది. కాగా... తొమ్మిదో తరగతి నుంచి వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివిన వాళ్లే.. రాష్ట్రంలో వైద్య విద్యకు స్థానిక కోటాలో అర్హులంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలపై హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. తెలంగాణలో శాశ్వత నివాసితులకు ఈ నిబంధన వర్తించదని పేర్కొంటూ.. 'తెలంగాణ మెడికల్ అండ్ డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్–2017'కు జీవో 33 ద్వారా ప్రభుత్వం తెచ్చిన సవరణ, రూల్ 3(ఏ)ని పునర్నిర్వచించింది. శాశ్వత నివాసులు కేవలం రెండేళ్లు ఇతర రాష్ట్రాల్లో చదువుకుంటే.. స్థానికులు కాకుండా పోబోరని అభిప్రాయ పడింది. శాశ్వత నివాసులైన విద్యార్థులను గుర్తించి, వారికి మెడిసిన్ కౌన్సెలింగ్‌లో అవకాశం కల్పించాలని ఆదేశించింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. తెలంగాణలో వైద్యవిద్యలో అడ్మిషన్లకు ప్రభుత్వం 2017లో నిబంధనలను రూపొందించింది. అయితే.. విభజన చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు ఈ ఏడాది జూన్ 2తో ముగియడంతో.. ఆ నిబంధనలకు సవరణలను తీసుకొస్తూ.. సర్కారు జూలై 19న జీవో 33ని తీసుకుని వచ్చింది. దీని ప్రకారం.. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు వరుసగా తెలంగాణలో చదివిన వాళ్లే స్థానికులు అని రూల్ 3(ఏ)లో నిర్వచించింది. అయితే.. ఇంటర్‌తోపాటు నీట్ కోచింగ్, ఇతరత్రా కారణాల వల్ల వేరే రాష్ట్రాల్లో చదివిన తెలంగాణ శాశ్వత స్థానికులైన విద్యార్థుల పాలిట ఈ నిర్వచనం శరాఘాతంగా మారింది. సొంత రాష్ట్రంలో స్థానికులు కాకుండా పోవడంపై 130 మందికి పైగా విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. 53 వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు. తెలంగాణ స్థానికులమే అయినా.. కేవలం ఒకట్రెండేళ్లు ఇతర రాష్ట్రాల్లో చదివినంత మాత్రాన ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలకు కాంపిటెంట్ కోటాలో 85శాతం సీట్లకు మమ్మల్ని అనర్హులుగా ప్రకటించడం చెల్లదని కోర్టుకు వివరించారు. పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావుల ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం, కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, ఎ.ప్రభాకర్‌రావు వాదనలను వినిపించారు. 'ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు ముగియడంతో.. తెలంగాణ లోకల్ ఏరియాగా ఉంటుంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ స్థానికులకు స్థానిక కోటా సీట్లు దక్కేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దాంతో రూల్స్ సవరించాం. తెలంగాణ శాశ్వత నివాసితులకే స్థానిక రిజర్వేషన్ దక్కడం రాష్ట్ర ప్రభుత్వ విధాన నిర్ణయం' అని పేర్కొన్నారు.

# ఏచూరి మృతిపై ప్రముఖుల దిగ్భ్రాంతి


**ఓ ధృవతార రాలిపోయిందని వ్యాఖ్య**

**సీతారాం మరణం కలచివేసిందన్న చంద్రబాబు**

**మమతా బెనర్జీ, పలువురు కేంద్రమంత్రుల సంతాపం**

న్యూఢిల్లీ,  నీలగిరి వార్త ప్రతినిధి

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. దేశ రాజకీయాల్లో ఆయన పాత్రను కొనియాడుతూ.. ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొంటూ 'ఎక్స్'లో పోస్టులు పెట్టారు. ఏచూరి మరణం తనను తీవ్రంగా కలచివేసిందని ఏపీ సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. భారత రాజకీయాల్లో ఆయన గౌరవస్థానం పొందారన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన మేధావి అని కొనియాడారు. అట్టడుగు వర్గాల ప్రజలతో మంచి అనుబంధం ఉన్న నేత అన్నారు. విశాల దృక్పథంతో కూడిన రాజకీయ చర్చలు పార్టీకి అతీతంగా ఆయనకు గుర్తింపు తీసుకొచ్చాయని తెలిపారు. సీతారాం ఏచూరి మరణం పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన తనకు మంచి మిత్రుడు, ఆప్తుడన్నారు. ఇకపై ఏచూరితో సుదీర్ఘ చర్చలను కోల్పోతానంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఏచూరి మన దేశం పట్ల లోతైన అవగాహన ఉన్న నేత 'ఐడియా ఆఫ్ ఇండియా'కు రక్షకుడిగా పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో ఏచూరి కుటుంబ సభ్యులు, స్నేహితులు, అనుచరులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏచూరి మరణం పట్ల బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఒక ప్రముఖ పార్లమెంటేరియన్ అని.. అలాంటి గొప్ప నేత మరణం జాతీయ రాజకీయాలకు తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబానికి, స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఏచూరి మరణం దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు. ఏచూరి నిష్ణాతుడైన రాజకీయవేత్త, ఆలోచనాపరుడు. ప్రజా ప్రయోజనాల కోసం ఆయన పునరంకితమయ్యారని జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్ అన్నారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం తీవ్ర విషాదం నింపింది. ప్రజా పోరాట యోధుడిని కోల్పోయాం. ప్రజా ఉద్యమాలకే జీవితం అంకితం చేసిన వారికి కన్నీటి నివాళులు అర్పిస్తున్నాను. అమర్ రహే కామ్రేడ్ సీతారాం ఏచూరి అని నారా లోకేశ్ సంతాపం తెలిపారు. సీపీఎం అగ్రనేత ఏచూరి మరణం పట్ల కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, కిరణ్ రిజుజు తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏచూరి మరణం నన్ను కలచివేసింది. ఆయన నాకు మంచి మిత్రుడు. నికార్సయిన కమ్యూనిస్టు యోధుడు. విద్యార్థి ఉద్యమాల్లో చురకైన పాత్ర పోషించిన ఏచూరి.. దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేశారు. గొప్ప వక్త. వామపక్ష ఉద్యమాలకు



దిక్సూచి. ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు. నేటి తరం నేతలు ఆయన పంథాను ఆదర్శంగా తీసుకొని అంతరాల్లేని సమాజం కోసం కృషి చేయడయే నిజమైన నివాళని ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య అన్నారు. సీతారాం ఏచూరి ప్రజల తరఫున బలమైన గొంతుకగా పనిచేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఏచూరి అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి.

# నింగికేగిన మరో రాజకీయ ధృవతార

**సిపిఎం దిగ్గజనేత సీతారాం ఏచూరీ కన్నుమూత**

**ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఎయిమ్స్‌లో కన్నుమూత**

**సంతాపం ప్రకటించిన సిపిఎం పొలిట్ బ్యూరో**

**పలువురు ప్రముఖుల సంతాపం...**


న్యూఢిల్లీ, నీలగిరి వార్త ప్రతినిధి



మాటల్లో మెతకదనం..భావంలో తీవ్రత..మృదు స్వభావం ఆయన సొంతం. మెతకగా ఉన్నట్లు కనిపించినా...దేశం కోసం పాటుపడే ఆయన అతురత చురకత్తిలా ఉండేది. సమస్య ఎక్కడ ఉన్నా పరుగెత్తే ప్రవాహం ఆయన నైజం. చిన్న వయసులోనే రాజకీయాల్లో ఆరితేరారు. వామపక్షభావజాలం అనుఋవణువూ నింపుకున్న ఏచూరి..నిరంతరం భారత ఆర్థిక అభివృద్ధి కోసం తపించేవారు. ఆయనే సీతారం ఏచూరి. ఇంతటి మహోన్నతుడు భారత రాజకీయాల్లో తనకంటూ ఓ చరిత్ర లిఖించుకున్నారు. అత్యంతం పిన్నవయసులోనే దేశంలో అత్యున్నత స్థానానికి ఎదిగిన తెలుగు బిడ్డ. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్‌లో కొద్ది వారాలుగా చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో భారత రాజకీయాల్లో ఓ ధృవతార నింగికేగింది. ఆయన మృతికి ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, సిపిఎం పొలిట్ బ్యూరో సమా పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా గుర్తింపు పొందిన ఏచూరి.. 1992 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 32 ఏళ్లుగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగు తున్న ఏచూరి 2015లో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2005 – 2017 వరకు బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఆయన పూర్తిపేరు ఏచూరి సీతారామరావు. 1952 ఆగస్టు 12 చెన్నైలో వైదేహి బ్రాహ్మణులైన సర్వేశ్వర సోమయాజులు ఏచూరి,కల్పకం దంపతులకు జన్మించారు. తండ్రి సర్వేశ్వర సోమయాజులు ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్లో ఇంజినీర్‌గా పని చేశారు. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారిగా ఉండేవారు. ఏచూరి బాల్యం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది. భాగ్యనగరంలోని అల్ సెయింట్స్




హైస్కూల్లో ఆయన మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారు. 1970లో సీబీఎస్సీ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనామిక్స్‌లో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అనంతరం అక్కడే పీహెచ్డీ కోర్సులో చేరారు. అయితే అప్పటికే దేశవ్యాప్తంగా ఎమ్జ్గ÷న్సీ విధించడం.. ఏచూరీని అరెస్ట్ చేయడంతో పీహెచ్‌డీని కొనసాగించలేకపోయారు. సీతారాం ఏచూరి రెండు వివాహాలు చేసుకున్నారు. ఆయన మొదటి భార్య ఇంద్రాణి మజుందార్ కాగా.. జర్నలిస్టు సీమా చిత్తీ రెండో భార్య. ఏచూరి రెండో భార్య సీమా చిస్తీ జర్నలిస్టు. తన భార్య తనకు ఆర్థికంగా సహకరిస్తుందని ఏచూరి ఒకసారి చెప్పారు. మొదటి భార్యకి ఒక కుమార్తె, కుమారుడు సంతానం ఉండేది. అయితే కుమారుడు ఆశిష్.. 2021 ఏప్రిల్ 22న కొవిడ్‌తో మరణించారు. తప్పు జరిగితే సహించలేని మనస్థత్వం ఏచూరిది. అందుకే చిన్నప్పటి నుంచే రాజకీయాల్లోకి రావాలనే కుతూహలం ఉండేది. విద్యార్థిగా ఉన్నప్పుడే ఎస్ఎఫ్ఎస్ఐ నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఎంలో చేరారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ బాధితుల్లో ఏచూరీ కూడా ఒకరు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. జేఎన్‌యూ విద్యార్థి సమాఖ్యకు ఏచూరి మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్షాలకు కంచుకోటగా మార్చారు. అనంతరం ఎస్ఎఫ్ఎస్ఐ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఎం కేంద్ర కమిటీలో చేరారు. 1990లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, 2005లో వెస్ట్ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఎం మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేరళ విప్లవ సూర్యుడు వీఎస్ అచ్యుతానందన్‌కి ఏచూరి అత్యంత సన్నిహితుడు. ప్రజా సమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# నయా చరితకు నాంది!

కృషితో నాస్తి దుర్భిక్షమ్ అన్న నానుడిని పారిస్ పారాలింపిక్స్‌లో మన క్రీడాకారులు నిరూపించారు. వైకల్యాన్ని అధిగమించి, పరిహాసాలను పారదోలి పట్టుదలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన భారత క్రీడాకారులకు జేజేలు. ఇదివరకెన్నడూ లేనివిధంగా మూడు పదులకు చేరువగా పతకాలను సాధించి కొత్త చరిత్ర సృష్టించారు. దీనికి ముందు ఇదే వేదికపై జరిగిన సమ్మర్ ఒలింపిక్స్‌లో ఆశించిన రీతిలో రాణించలేకపోయామే అన్న బాధ నుంచి ఇది కొంత ఊరటనిచ్చింది. ఏడు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, 13 కాంస్యాలతో మొత్తం 29 పతకాలతో పతకాల పట్టికలో



భారత్ 18వ స్థానంలో నిలవడం గొప్ప విషయమే. ఇప్పటివరకు జరిగిన పారాలింపిక్ క్రీడల్లో భారత్ మొత్తంగా 60 పతకాలు సాధిస్తే.. ఈ ఒక్క పారాలింపిక్స్‌లోనే సగానికి పైగా పతకాలు రావడం విశేషం. దాదాపు రెండు వారాల పాటు జరిగిన ఈ పోటీల్లో 549 పతక ఈవెంట్లలో ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన 4,400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 84 మందితో కూడిన భారత క్రీడా బృందం 12 క్రీడాంశాల్లో పాల్గొని పతకాల పంట పండించింది.ఓవరాల్‌గా చూసినప్పుడు చైనా తన తిరుగులేని ఆధిక్యతను ఈసారి కూడా కొనసాగించింది. టోక్యో పారాలింపిక్స్‌లో మాదిరిగానే 94 స్వర్ణాలు సహా 220 పతకాలు సాధించి నెంబర్ వన్ స్థానంలో అది నిలవగా, 49 స్వర్ణాలు సహా 124 పతకాలతో బ్రిటన్ ద్వితీయ స్థానంలోను, 105 పతకాలతో అమెరికా తృతీయ స్థానంలోనూ నిలిచాయి. 1972లో తొలి భారత పారాలింపిక్ విజేతగా మురళీకాంత్ పేట్కర్, తొలి మహిళా పారాలింపియన్‌గా 1984లో మాలతీ కృష్ణమూర్తి హెూల్లా నిలిచారు.

ఆ తరువాత మరో ముగ్గురు మహిళలు మాత్రమే అటువంటి గౌరవాన్ని పొందారు. ప్రస్తుత పారిస్ పారాలింపిక్స్‌లో ఏకంగా 10 మంది మహిళలు పతకాలు సాధించి శెభాష్ అనిపించుకున్నారు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్‌లో స్వర్ణంతో ఇప్పటికి రెండు పారాలింపిక్ స్వర్ణాలు గెలిచిన అవని మినహా మిగిలిన తొమ్మిదిమంది తొలిసారి విజయ దుందుభి మోగించిన వారే. రెండు చేతులు లేకున్నా, కాలితోనే బాణం సంధించే జమ్ము కాశ్మీర్‌కు చెందిన 17 ఏళ్ల శీతల్‌దేవి రాకేశ్‌కుమార్‌తో కలిసి మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్యం సాధించడంతోపాటు, చిన్న వయసులో పారాలింపిక్స్‌లో పతకం దక్కించుకున్న భారత ఆర్చర్‌గా అరుదైన రికార్డును నెలకొల్పింది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన తెలుగమ్మాయి దీప్తి జివాంజి 400 మీటర్ల పరుగులో కాంస్యం సాధించి, మానసిక వైకల్యం తన లక్ష్యాన్ని ఆపలేదని నిరూపించింది. తల్లిదండ్రుల త్యాగాన్ని గుర్తుంచుకుని తన కోసం అమ్మేసిన స్థలాన్ని కొని వారికి కానుకగా ఇచ్చింది. అవమానాలను అధిగమించి 100, 200 మీటర్లలో రాణి ప్రీతిపాల్ రెండు కాంస్యాలు సాధించింది.ఇప్పటికే పేరున్న జావలిన్ త్రోయర్ సుమిత్ ఆంటిల్, హై జంపర్ మారియప్పన్ తంగవేలు లాంటి వారితోపాటు కొత్తగా సత్తా చాటిన క్రీడా అణిముత్యాలెందరో ఉన్నారు. పొట్టికాలుతో పుట్టి అవహేళనను ఎదుర్కొన్న ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ 3 నెలల క్రితం గజ్జల్లో గాయంతో వైదొలిగే పరిస్థితి ఎదురైనా%% మొక్కవోని దీక్షతో పోరాడి హైజంప్‌లో స్వర్ణాన్ని సాధించాడు. టోక్యోలో రజతం సాధించిన ప్రవీణ్ ఇప్పుడు రెట్టించిన పట్టుదలతో పోరాడాడు. మరుగుజ్జుగా అవమానాలెదుర్కొన్న హర్యానాకు చెందిన నవదీప్‌సింగ్ జావెలిన్ త్రోలో స్వర్ణం సాధించాడు. కాళ్లలో సమస్యతో సరిగ్గా నిలబడలేని హర్యానాకు చెందిన హర్విందర్ ఎకనామిక్స్‌లో పిహెచ్‌డి చేస్తూనే ఆర్చరీలో స్వర్ణం సాధించాడు. రైలు ప్రమాదంలో కాలుకోల్పోయిన నితేష్‌కుమార్ కృత్రిమ పాదంతో బ్యాడ్మింటన్ ఆడి, నాలుగు పదుల వయసులో పసిడి కల నెరవేర్చుకున్నాడు. ఉగ్రవాదులు పేల్చిన మందుపాతరకు పాదం కోల్పోయిన నాగాలాండ్‌కు చెందిన ఆర్మీ మాజీ హవాల్దార్ హెూకాటో హెూటోజీ సెమా షాట్‌పుట్‌లో కాంస్యం సాధించాడు. సుమిత్ అంటిల్ జావిలిన్ త్రోలో వరుసగా రెండోసారి స్వర్ణాన్ని అందుకున్నాడు.

## కార్బన్‌ను తగ్గించడమే లక్ష్యం

### ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్‌లో నిపుణులు




హైదరాబాద్ :

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండిస్టీ (సిఐఐ) ఆధ్వర్యంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ 23వ ఎడిషన్ ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని హెచ్ఐసిసిలో సెప్టెంబర్ 11, 12 తేదీలలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ సంవత్సరం "శక్తి సామర్థ్యం ద్వారా తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు మార్పును వేగవంతం చేయడం" అనే థీమ్‌ను ఎంచుకుంది. బుధవారం జరిగిన సమావేశంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఇఇ) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జాతీయ ఇంధన సామర్థ్య విధానాలు, కార్యక్రమాలపై తన అభిప్రాయాలను తెలిపారు. సుస్థిర ఇంధన విధానాలను నడపడంలో పరిశ్రమలు కీలక పాత్ర పోశిస్తాయన్నారు. కర్బన ఉద్గార లక్ష్యాలను సాధించడంలో శక్తి సామర్థ్యాలు కీలక పాత్ర పోశిస్తాయన్నారు. ఈ సమ్మిట్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు, ప్రధాన సంస్థల నుండి 2000 మంది ప్రతినిధులు పాల్గంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

## 15 వరకు అమెజాన్ వార్షికోత్సవ సేల్

బెంగళూరు :

తమ 7వ వార్షిక సేల్‌ను ప్రారంభించామని అమెజాన్ బిజినెస్ తెలిపింది. సెప్టెంబర్ 15 వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఈ సేల్‌లో వినియోగదారులు 70 శాతం వరకు డిస్కౌంట్ పొందవచ్చని తెలిపింది. 30 రోజుల వడ్డీరహితమైన క్రెడిట్ ఆప్షన్‌తో పాటు రూ.9999 క్యాష్‌బాక్‌ను అందిస్తున్నట్లు పేర్కొంది. స్మార్ట్ వాచీలు, హెూమ్, కిచెన్ ఉపకరణాలు, ల్యాప్ టాప్స్, ఆఫీస్ ఫర్నిచర్, సెక్యూరిటి కెమేరాలు, స్మార్ట్ టివిలు తదితర ఉత్పత్తులపై రాయితీలు లభిస్తాయని అమెజాన్ బిజినెస్ డైరెక్టర్ సుచిత్ సుభాస్ తెలిపారు.




# పెంపుడు జంతువుల ఫుడ్ కేటగిరిలోకి గ్రోవెల్ గ్రూపు

## కార్నివెల్ బ్రాండ్‌తో ప్రవేశం

## ఎనిమిది శాతం మార్కెట్ వాటాపై దృష్టి

హైదరాబాద్




ఆక్వాకల్చర్ ఫీడ్, సీఫుడ్ ప్రాసెసింగ్‌లోని గ్రోవెల్ గ్రూపు కొత్తగా కార్నివల్ బ్రాండ్ పేరుతో పెంపుడు జంతువుల అహారోత్పత్తుల రంగంలోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. బుధవారం హైదరాబాద్‌లో గ్రోవెల్ ప్రమోటర్ ఎంఎస్ఆర్ కార్తీక్, గ్రోవెల్ పెట్ న్యూట్రిషన్ బిజినెస్ హెడ్ జెఎస్ రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. తమ సంస్థ సహజమైన, సూపర్‌ఫుడ్ పదార్థాలతో కూడిన ప్రీమియం పెంపుడు జంతువుల ఆహారాన్ని అందిస్తుందన్నారు. "కార్నివెల్"ను ప్రారంభించడంతో వేగంగా అభివృద్ధి చెందుతున్న పెంపుడు జంతువుల ఆహార రంగంలో వ్యూహాత్మకంగా విస్తరించనున్నామన్నారు. ప్రస్తుతం భారత్‌లో ఈ మార్కెట్ విలువ రూ.3,500 కోట్లుగా ఉందని.. 2028 కల్లా రూ.8,300 కోట్లకు చేరొచ్చని అంచనా వేశారు. కాగా 2030 నాటికి కనీసం 8 శాతం మార్కెట్ వాటాను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తమ తొలి ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని సింగరాయకొండలో ఏర్పాటు చేశామన్నారు. పెంపుడు జంతువులకు తాము ప్రత్యేకంగా శాఖహార ఉత్పత్తులను కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు.

# నథింగ్ సర్వీస్ సెంటర్ నెట్‌వర్క్ విస్తరణ

న్యూఢిల్లీ :

లండన్‌కు చెందిన స్మార్ట్‌ఫోన్ల తయారీ బ్రాండ్ నథింగ్ భారత్‌లో తన సర్వీసు సెంటర్ నెట్‌వర్క్‌ను విస్తరించినట్లు ప్రకటించింది. తమ పెరుగుతున్న వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా ప్రస్తుత పండుగ సీజన్‌కు ముందు సర్వీసు సేవలను కూడా పెంచాలని యోచించామని పేర్కొంది. ఈ క్రమంలోనే అక్టోబర్‌లో హైదరాబాద్, చెన్నరులలో రెండు కొత్త సెంటర్లను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపింది. అదనంగా ఐదు మల్టీబ్రాండ్ సేవా కేంద్రాల్లోనూ తమ సర్వీసులను పొందవచ్చని పేర్కొంది. త్వరలోనే మరిన్ని రాబోతున్నాయని నథింగ్ ఇండియా మార్కెటింగ్ హెడ్ ప్రణరు రారు తెలిపారు.




NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

## సామ్‌సంగ్‌లో 200 మందిపై వేటు..!




న్యూఢిల్లీ :

దిగ్గజ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ఇండియా తన 200 మంది ఉద్యోగులను ఇంటికి పంపించే పనిలో ఉంది. దేశంలో ఆ కంపెనీ వ్యాపారం మందగించడంతో కార్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్‌లుగా పని చేస్తున్న పలువురిపై వేటు వేయాలని నిర్ణయించుకుందని సమాచారం. ఆ సంస్థలో మొత్తంగా 2000 పైగా ఎగ్జిక్యూటివ్‌లు పని చేస్తున్నారు. ఇందులో 10 శాతం మందికి ఉద్వాసన పలకనుంది. ఇటీవల ఆ సంస్థ అమ్మకాల్లో పతనం చోటు చేసుకోవడంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.

## అవివా నుంచి సిగేచర్ ఇన్‌క్రీజింగ్ ఇన్‌కం ప్లాన్

న్యూఢిల్లీ :

ప్రయివేటు రంగంలోని అవివా లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా అవివా సిగేచర్ ఇన్‌క్రీజింగ్ ఇన్‌కం ప్లాన్‌ను ఆవిష్కరించినట్లు వెల్లడించింది. ఇది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, జీవిత బీమా సేవింగ్స్ ప్లాన్ అని ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. పదవీ విరమణ తర్వాత భద్రతను మెరుగుపర్చడానికి ఇది దోహదం చేస్తుందని తెలిపింది. ప్రతి 3వ సంవత్సరంలో ఆదాయంలో 15 శాతం పెంపుదలను అందిస్తోందని వెల్లడించింది. 100 ఏళ్ల వరకు సమగ్రమైన ఆర్థిక భద్రతను అందిస్తుందని ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వినీత్ కపాహి తెలిపారు.

AVIVA
Life Insurance

# నేరాల నియంత్రణకు నిఘా పరికరాలు - ఏసీపీ రవికుమార్.





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్

:మంచిర్యాల జిల్లా నేర నిరూపణలో సిసి కెమెరాలు చాలా కీలకంగా పనిచేస్తాయి అని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గురువారం బెల్లంపల్లి పట్టణంలోని పలు దుకాణాల యజమానుల సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ సి పి రవి కుమార్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన ద్విచక్ర వాహనాల షో రూమ్ యజమానులకు ముందుగా అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ జరుగుతోందని అన్నారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని నేరం చేసినవారిని పట్టుకోడానికి వీలుంటుందని సీసీ కెమెరాలు ఎంతో భద్రత కల్పిస్తాయని అన్నారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని నూతన చట్టాలు పేర్కొవడం జరిగిందని అన్నారు. మంచి కోసం రక్షణ కోసం ముందుకు వచ్చి నిఘా పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన సీఐ అఫ్జలుద్దీన్, ఎస్ఐ మహేందర్ లని ఏసీపీ అభినందించారు.

# రైలు హాల్టింగ్ కోరుతూ వినతిపత్రం అందించిన మాజీ ఎంపీ..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలకు హాల్టింగ్ కోరుతూ పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత గురువారం సికేంద్రబాద్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ కుమార్ జైన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ నేత మాట్లాడారు. సికింద్రాబాద్, నాగ్ పూర్ మధ్య ఆదివారం నుంచి ప్రారంభం కానున్న వందే భరత్ రైలుకు హల్టింగ్ కోసం వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గతంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే బోర్డు చైర్మన్ లను హల్టింగ్ కోసం కలిసిన విషయం గుర్తుచేశారు. ఇటీవల రైల్వే శాఖ వెల్లడించిన హాల్టింగ్ జాబితాలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లలో ఒక్క రైల్వే స్టేషన్ సైతం లేకపోవడం కనిపిస్తుందని అన్నారు. రైల్వేకు అత్యధిక ఆదాయం అందిస్తున్న మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భరత్ రైలును నిలుపాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ను మరోమారు కోరడం జరిగిందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంతో పాటుగా వ్యాపారాలకు మంచిర్యాల కేంద్ర బిందువు అని నాగ్ పూర్, హైదరాబాద్ నడుమ ప్రయాణాలు జరుగుతున్నాయి అని ప్రజల అవసరాలను గుర్తించాలని అన్నారు. వెంకటేష్ నేత వెంట జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ తదితరులు ఉన్నారు.


# చంద్రగిరి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## నలుగురు అక్కడిక్కడే దుర్మరణం

తిరుపతి

:తిరుపతి జిల్లాలో గురువారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. చంద్రగిరి మండలం భాకరాపేట కనుమ రహదారిలో ఓ కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. కలకడ నుంచి చెన్నైకి టమాటా లోడుతో వెళ్తున్న కంటైనర్ లారీ అదుపు తప్పి కారు, బైక్‌ను ఢీకొట్టింది. కంటైనర్ కారుపై పడిపోగా నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి గాయాలు కాగా.. వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. కారులోని యువకుడు కంటైనర్ కింద చిక్కుకోగా.. తనను కాపాడాలంటూ వేడుకున్న దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టించాయి.

# ఆహారశుద్ధి యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు





## చిన్నతరహా పరిశ్రమలపై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,నీలగిరి వార్త ప్రతినిధి

ఏపీలో ఆహారశుద్ధి యూనిట్ల ఏర్పాటుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. రైతులను ప్రోత్సహించేలా వీటిని ఏర్పాటు చేస్తామని అన్నారు.సచివాలయంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ, ఆహారశుద్ధి పరిశ్రమలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి చేయూత ఇస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన పూర్తి సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కులు ఏర్పాటు చేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. రాజధానిలో రైతుల భాగస్వామ్యంతో వారికి ఎలా లబ్ది చేకూర్చామో అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులోను అవలంభించాలన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఏడు క్లస్టర్లను పూర్తి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీ కింద రూ.100 కోట్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు.

# సీతారాం ఏచూరి లెఫ్ పార్టీలకు దారిదీపం

## ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ముద్ర వేశారు

## సీతారాం ఏచూరి మరణపై ప్రధాని మోడీ

## ఏచూరి మంచి రాజకీయ నాయకుడన్న వెంకయ్య

## పలువురు నేతల దిగ్భ్రాంతి..సంతాపం ప్రకటన

న్యూఢిల్లీ,¯నీలగిరి వార్త ప్రతినిధి

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల దేశ వ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో ఆయన పాత్రను కొనియాడుతూ.. ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొంటూ 'ఎక్స్'లో పోస్టులు పెడుతున్నారు. ఏచూరి మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. వామపక్షాలకు ఆయనొక దారిదీపం అని పేర్కొన్నారు. రాజకీయాల్లో అందరితో కలిసిపోయే సామర్థ్యం ఉన్న ఏచూరి.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా తనదైన ముద్ర వేశారన్నారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన ప్రధాని మోదీ.. గతంలో ఏచూరితో కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసుకున్నారు.సీతారాం ఏచూరి మరణం పట్ల కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ సంతాపం ప్రకటించారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవిత కాలం పనిచేశారన్నారు. తెలుగువాడిగా ఏచూరిని తెలుగు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని బండి సంజయ్ అన్నారు. బలహీన వర్గాల హక్కుల కోసం ఏచూరి పోరాటం చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం అదే పార్టీలో ఉండి పోరాడారన్నారు. ఏచూరి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ రాజకీయవేత్త, వామపక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఇక లేరనే వార్త తెలిసి చాలా బాధపడ్డానని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తంచేశారు.సీతారాం ఏచూరి ప్రియమైన మిత్రుడు, చాలా ప్రభావవంతమైన ప్రజావక్త, స్పష్టమైన పార్లమెంటేరియన్ అని పేర్కొన్నారు. ఆయన వామపక్ష రాజకీయ భావజాలానికి ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. తాము స్నేహంగా ఉండేవారమన్నారు. ఎల్లప్పుడూ వివిధ జాతీయ సమస్యల గురించి పరస్పరం చర్చించుకునే వాళ్లమని గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సీతారాం ఏచూరి మంచి పాఠకుడు, అనేక అంశాలపై తన అభిప్రాయాలను చాలా స్పష్టతతో వ్యక్తం చేసేవారని తెలిపారు. ' ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వారి కుటుంబసభ్యుల దగ్గర వాకబు చేశాను. అయితే అంతలోనే ఆయన మరణ వార్త రావడం దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. విద్యావేత్తగా ఉన్న ఏచూరి సీపీఎం పార్టీలో చేరి క్రియాశీలకంగా నిలిచారని, అనేక ప్రజా కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. సీపీఎం, అనుబంధ ప్రజా సంఘాల్లో ఎన్నో పదవులు చేపట్టి అంచెలంచెలుగా దేశ నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. బలమైన రాజకీయ నాయకుడ్ని దేశం కోల్పోయిందని, ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఏచూరి అకాల మరణం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. ఏచూరి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా రాజకీయ సేవ చేసిన విశిష్టమైన రాజకీయ నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి. జాతీయ స్థాయిలో ఎన్నో ప్రజా ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించారు. సీపీఎంకు సారథ్యం వహిస్తోన్న ఆయన.. అనారోగ్యంతో మృతిచెందడం తీవ్రంగా బాధించింది. ఏచూరి కుటుబ సభ్యులకు, సీపీఎం శ్రేణులకు నా ప్రగాఢ సానుభూతి. ప్రజలు, దేశం పట్ల ఆయన చూపించిన అంకిత భావం చిరస్మరణీయం ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంతాపం ప్రకటించారు.

# తమిళనాడులు పూర్తి కావచ్చిన పాంబన్ వంతెన

## 2న ప్రారంభించనున్న ప్రధాని మోడీ

చెన్నై,నీలగిరి వార్త ప్రతినిధి

రామనాథపురం జిల్లా పాంబన్ వద్ద రూ.535 కోట్లతో నిర్మించిన రైల్వే వంతెన పనులు ఈ నెలాఖరులో పూర్తికానున్నాయి. దీంతో అక్టోబరు 2న ప్రధాని నరేంద్రమోదీ ఈ వంతెనను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో ఆగ్నేయ దిశగా బంగాళాఖాతంలో పాక్ జలసంధి ప్రాంతంలో పాంబన్ రైల్వే వంతెన ఉంది. రామేశ్వరం దీవిని భారత భూభాగంతో కలిపుతూ 1914లో ఆ రైల్వే వంతెన ప్రారంభించారు. రైల్వే వంతెన దిగువన పడవలు, నౌకలు సులువుగా వెళ్లేలా వంతెన మధ్యలో పట్టాలు ఇరువైపులా పైకి లేచే విధంగా హైడ్రాలిక్ లిఫ్ట్‌యంత్రాలు ఏర్పాటు చేశారు. 2.05 కి.మీల. పొడవైన ఈ రైల్వే వంతెన దేశంలోనే అతి పొడవైనదిగా పేరుగడించింది. 1964లో పాంబన్ దీవిలో భారీ తుఫాన్ కారణంగా రైల్వే వంతెన బాగా దెబ్బతింది. ఆ తర్వాత రైల్వే ఇంజనీరింగ్ సాంకేతిక నిపుణులు ఆ వంతెనకు మరమ్మతులు చేశారు. 1988లో పాంబన్ రైల్వే వంతెనకు చేరువగా పొడవైన రహదారి వంతెన నిర్మించారు. అప్పటివరకూ మండపం ప్రాంతానికి రామేశ్వరానికి రైల్వే వంతెనే ప్రధాన రహదారిగా ఉండేది. ప్రస్తుతం ఈ రైల్వే వంతెన 110 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో తరచూ స్థిరత్వాన్ని కోల్పోతున్నట్లు అధికారులు గమనించారు. రైల్వే వంతెనలో కొన్ని చోట్ల బీటలు వారాయి. ఈ పరిస్థితుల్లో పాత వంతెనకు పక్కనే కొత్తగా రైల్వే వంతెన నిర్మించేందుకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. తొలివిడతగా రూ.250 కోట్లు విడుదల చేసి, 2019 మార్చి ఒకటి ప్రధాన నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేశారు. ఆగస్టు11న భూమి పూజతో పనులు ప్రారంభయ్యాయి. అప్పట్లో 2021 సెప్టెంబర్‌లోగా ఈ కొత్త రైల్వే వంతెన నిర్మాణం పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే పాంబన్ సముద్ర ప్రాంతంలో తరచూ ఏర్పడే అలల ఉధృతి, తుఫాన్లు తదితర వాతావరణ మార్పులు, ఇవే కాకుండా కరోనా లాక్‌డౌన్ తోడవటంతో నిర్దేశిత కాలంలోగా రైల్వే వంతెన పనులు పూర్తికాలేదు. ప్రాజెక్టు ప్రణాళికా వ్యయం కూడా రూ.535 కోట్లకు పెరిగింది. రైల్ వికాస్ నిగమ్ సంస్థ ఈ రైల్వే వంతెన నిర్మాణ పనులు చేపట్టింది. అదే సమయంలో పాత పాంబన్ రైల్వే వంతెనలో నౌకలకు దారివిడిచే ప్రాంతం వద్ద లిఫ్ట్ యంత్రాల్లో సాంకేతిక లోసం ఏర్పడటంతో 2023 డిసెంబర్ నుంచి రామేశ్వరానికి రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. రామేశ్వరానికి వెళ్లే రైళ్లన్నింటినీ మండపం, రామనాథపురం వరకు మాత్రమే నడుపుతున్నారు. కొత్తగా నిర్మించిన పాంబన్ రైల్వే వంతెన పొడవు 2.078 మీటర్లు. సముద్రంలో 333 కాంక్రీట్ పునాదులు నిర్మించారు. 101 స్తంభాలతో ఈ రైల్వే వంతెన నిర్మాణం త్వరలో పూర్తి కానుంది. ఈ కొత్త రైల్వేవంతెనపై ఒకే సారి రెండువైపులా రైళ్లు నడిచేలా డబల్ ట్రాక్ వేస్తున్నారు. ప్రస్తుతం పట్టాల ఏర్పాటు పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ రైల్వే వంతెన దిగువగా నౌకలు, పడవలు సులువుగా వెళ్లేందుకు వీలుగా వంతెన మధ్యలో 27 మీటర్ల ఎత్తుతో హైడ్రాలిక్ లిఫ్ట్ యంత్రాలు కూడా అమర్చారు. ఈ రైల్వే వంతెనపై అక్టోబర్ 2 నుండి రైళ్ల రాకపోకలు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ ఆర్ఎన్ సింగ్ ప్రకటించారు. కాగా అక్టోబర్ 2వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ ఈ రైల్వే వంతెనను ప్రారంభిస్తారని కేందప్రభుత్వ వర్గాలు తెలిపాయి. వెలువడాల్సి వుంది.



Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం
13-09-2024
05



# పోతన గూడెం, అయ్యన్న కుంట గ్రామాలలో ఫీవర్ సర్వే,మెడికల్ క్యాంపు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 12.

పెద్ద దోర్నాల మండలం పోతున్న గూడెం అయ్యన్న కుంట, నల్లగుంట్ల సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించి,మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. నల్లగుంట్ల గ్రామంలో లార్వా సర్వే నిర్వహించడం జరిగింది. ఎంపీ హెచ్ ఎస్. రాఘవేంద్రరావు, కె.ఇస్రాయిల్,లు మాట్లాడుతూ జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరూ వైద్యాధికారి( డాక్టర్) తో సెకప్ చేయించుకొని డాక్టర్ ఇచ్చిన మందులు అనే వాడాలన్నారు.దోమల నివారణ కొరకు పాగిగ్, డిడిటి, పిచికారి చేయడం జరిగింది అన్నారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలి అన్నారు. నీటి డ్రమ్ములపైన, తొట్లపైన మూతలు పెట్టుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి రక్త పరీక్ష నమూనాలు చేశామన్నారు.ఆరోగ్య %శీ% మన చేతుల్లో ఉందని,ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని గిరిజన ప్రజలకు సలహాలు,సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ మల్లేశ్వరి, ఏఎన్ఎంలు,ఎంపీ హెచ్ ఎస్ మలేరియా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అడవి పంది దాడి .. ఏరువరామిరెడ్డికి తీవ్ర గాయాలు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 12.

పెద్ద దోర్నాల మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఏరువ. జయరామిరెడ్డి తన పత్తి పొలంలో గడ్డి కోస్తుండగా అకస్మాత్తుగా అడవి పిల్లల పంది జయరా మీరెడ్డి పై దాడి చేసి క్రింద పడవేసి కుడి ఫిర్యా, తొడ పైన తీవ్ర కోరలతో కొరకడంతో మూడు చోట్ల తీవ్రగాయమైంది.వెంట నేగ్రామస్తులు పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దోర్నాల ప్రభుత్వ వైశాల్లో వైద్యాధికారులు ప్రధమ చికిత్స అనంతరము. మెరుగైన చికిత్స కొరకు మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ప్రభుత్వ ధనం దుర్వినియోగం: బిజెపి మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబరు 12.

పెద్ద దోర్నాల మండలంపెద్ద బొమ్మలాపురం గ్రామంలో ప్రభుత్వ ధనాన్ని దారి మళ్ళించారని, పెద్ద దోర్నాల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సురవరం. గండి వీరారెడ్డి స్థానిక శివసదనములో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2018 నుండి2024 సంవత్సరం వరకు ప్రధానమంత్రి 14 వ15 వ ఆర్థిక సంఘం నిధులను పెద్ద బొమ్మలాపురం గ్రామ పంచాయతీలో నాయకులు అధికారులు కుమ్మక్కై దోసుకు తిన్నారన్నారు. కోట్ల రూపాయలు నిధులను దుర్వి నియోగం చేశారని విలేకరుల సమావేశంలో అన్నారు. తన దగ్గర తగిన ఆధారాలు ఉన్నాయని , పత్రిక ముఖంగా తెలియజేశారు. పెద్ద బొమ్మలాపురం గ్రామంలో ఎన్ని బిల్డింగులు నిర్మించారు, ఎన్ని బోర్లు వేశారు, ఏ ఇంటి దగ్గర పైప్ లైన్లు, కుళాయిలు బిగించారు. పంచాయతీ సెక్రెటరీ కానీ, ఎంపీడీవో కానీ, నిజం నిగ్గు తేల్చాలన్నారు. ఎంత ఖర్చు పెట్టి పెద్ద బొమ్మలాపురం గ్రామంలో అభివృద్ధి పనులు చేశా రో తెలియజేయాలన్నారు. మాజీ జెడ్పిటిసి, ఒ ఎస్సీ వర్గానికి చెందిన దళితులకు సర్పంచిగా అవకాశం ఇస్తే తనకున్న ధన దాహంతో కోర్టుకు వెళ్లి ఎస్సీల సర్పంచి రిజర్వేషన్లు రద్దు చేయించిన ఘనత మాజీ జడ్పిటిసి కి దక్కుతుందన్నారు. డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇదేనా అంటూ ప్రశ్నించారు. తన సొంత వదినకు వంటరి మహిళా పెన్షన్ ఇప్పించారన్నారు. పేదలకు రావాల్సిన రాయితీలను సంపన్నులకు కట్టబెడుతున్నారన్నారు. మాజీ మంత్రి అండదండలతో అక్రమాలకు తెర తీసి కోట్లు కూడా పెట్టుకున్నారన్నారు.సామాన్యుడు ఆర్థికంగా రాజకీయంగా ఎదగటం ఇష్టం లేదని మాజీ జెడ్పిటిసి మొదటి నుండి వివక్ష చూపుతూ తన స్వార్థం కోసం స్వార్థ రాజకీయాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సూరవరం.గండి వీరారెడ్డి,భాష, అంబటి. అల్లూరి రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి సాధించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి మహిళా శక్తి కార్యక్రమాల్లో కామారెడ్డి జిల్లా ముందుండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకాంక్షించారు. గురువారం రోజున జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , సెర్ప్ డిపిఎం, ఏపీఎం , సీసీల తో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు తగిన ఉపాధి మార్గాల కోసం ఎంపిక చేసి బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి తదితర ఆర్థిక సంస్థల ద్వారా మహిళలకు రుణ అవకాశం కల్పించి ఆర్థికాభివృద్ధి పెంపొందించుటకు బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా రివ్యూ చేసి ప్రగతి సాధించడంలో వెనకంజలో ఉన్న మండలాలు త్వరలోనే ప్రగతి సాధించాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం లను మండల అభివృద్ధి అధికారులు వారి వారి మండలాల్లో సమీక్షించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. బ్యాంక్ లింకేజి క్రింద తీసుకున్న రుణాలను వంద శాతం రికవరీ చేయాలని సీసీ లను ఆదేశించారు. ప్రగతి సాధించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి సురేందర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బి.రవికాంత్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, శ్రీనిది జిల్లా మేనేజర్ కిషోర్, పలు శాఖల అధికారులు, డి.పి.ఎం., ఏపిడి లు, ఏ. పి. ఎం. లు, సి.సి. లు తదితరులు పాల్గొన్నారు.



# 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఈ నెల 17న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లో ఎస్పీ సింధూ శర్మ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 17న తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు శాఖల వారీగా కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డీఎస్పీ నరసింహారెడ్డి, రాజారాం, మున్సిపల్ కమిషనర్ సుజాత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డిని విమర్శించే అర్హత గడ్డం నారాయణరెడ్డికి లేదు

ఎమ్మిగనూరు నీలగరి వార్త (12 సెప్టెంబర్)



ఎమ్మిగనూరు పట్టణం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డిని ఏ అర్హతతో మాజీ ఎల్ఎల్సీ డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి విమర్శిస్తారని, మీకు గతంలో ఎల్ ఎల్ సి డైరెక్టర్ పదవి ఇచ్చింది ఎవరో గుర్తు పెట్టుకొని మాట్లాడాలని టీడీపీ నాయ కులు మాచాపురం ఖాసిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి, ధర్మపురం గోపాల్లు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాల యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఒక నెల ముందు మీరు టీడీపీ నుంచి వైసీపీలోకి వెళ్లారు నిన్ను ఎంతోమంది వ్యతిరేకించిన మా ఎమ్మెల్యే బివి ఎల్ఎల్సీ డైరెక్టర్ చేసింది ఎవరో గుర్తు తెచ్చుకోవాలని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రజల ఆశీర్వాదంతో మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి 5.సార్లు ఎమ్మెల్యే, మంత్రి అయ్యారు. ప్రస్తుతం ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారని.. మరి గడ్డం నారాయణరెడ్డి మీరు ఒక వార్డు మెంబర్ గా గానీ, ఎంపీటీసీగానీ, సర్పంచ్ గా ఎక్కడైనా పోటీ చేశారా.. అటువంటివారు మా ఎమ్మెల్యే బీవీ విమర్శించే స్థాయి మీకు ఏ అర్హత ఉంటుంది. ఎమ్మెల్యే ను విమర్శించాలంటే ప్రత్యర్థి మా ఎమ్మెల్యే బీవి చేతిలో ఓడిపోయిన వైసీపీ అభ్యర్థి విమర్శిం చాలి గానీ తప్పు.. ఒక్కసారి కూడా ఎక్కడ పోటీ చేయని వ్యక్తులు కూడా విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదు నారా యణ రెడ్డి.గురు రాఘవేంద్ర ప్రాజెక్టు గురించి ఎమ్మెల్యే బీవీ కు అవగాహన లేదనడం హాస్యస్పదంగా ఉంది. గురు రాఘవేంద్ర ప్రాజెక్టును తెచ్చిన ఘనత ఒక్క బీవీ కుటుంబానికే దక్కు తుందని ఇదంతా ప్రజలకు తెలుసు ముందు మీరు ఇది తెలు సుకొని మాట్లాడాలని హితవు పలికారు. చీటర్లు ఎవరో ట్యూటర్లు ఎవరో కొంతకాలం మీకే తెలుస్తుందని తెలిపారు. కొన్ని వేల మంది ఓపెన్ కెనాల్ ద్వారా సాగు చేసుకుం టున్నారని, గతంలో చిలకలడోన రిజర్వ్ గురించి ప్రస్తుతం తాజా మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని విమర్శించింది మీరే కదా.నీటిపారుదల గురించి ఏ అర్హతతో మాట్లాడతారు.కేవలం రాజకీయ లబ్ధి కోసమే, పబ్లిసిటీ కోసమే మీరు మాట్లాడు తున్నారు. అధికారుల ద్వారానే సమాధానం ప్రజలకు రైతులకు తెలియజేస్తాం.బ్రహ్మాండమైన వర్షాలు కురవడంతో రైతులు సాగుకు నీరు అవసరం లేదు అవసరమైతే గురు రాఘవేంద్ర ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తాము.నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి రైతులకు ఎమ్మెల్యేకి బీవీపై నమ్మకం ఉంది. గడ్డం నారాయణరెడ్డి తెలుసుకుని మాట్లాడాలని ఇతవు పలికారు.

# హనుమాన్ నగర్ ఎక్స్ రోడ్ విఘ్నేశ్వరుని మండపంలో పుష్పలంకరణ



హనుమాన్ నగర్ ఎక్స్‌రోడ్‌లో ప్రతిష్ఠించిన 14వ గణేష్ ఉత్సవ కమిటీ

పెద్ద ఎత్తున హాజరైన మహిళా భక్తులు

తీరొక్క పువ్వులతో పుష్పాలంకరణ

పువ్వులతో స్వామివారిని అలంకరించిన కమిటీ సభ్యులు

తీర్థ ప్రసాదాలు మహా ప్రసాదాన్ని అందించిన కమిటీ

అలరించిన వివిధ మహిళల కోలాటాలు


మండపంలో విఘ్నేశ్వరుని సందర్శించుకుంటున్న ప్రజలు భక్తులు

మండపం వద్ద భక్తుల కోలాహలం

సాంస్కృతిక కార్యక్రమాలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ ఎక్స్ రోడ్ విడియాల నరసింహ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరునికి గురువారం సాయంత్రం పుష్పాలంకరణ అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులచే స్వామివారిని కొలుస్తూ ఆద్యంతం భక్తి పరవశంతో మండపం నిండిపోయింది ఓ గణనాథ మా కష్టాలను తొలగించి మాకు సుఖశాంతులతో పాటు ధన ధాన్యాలు విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ముక్తకంఠంతో మహిళలు పాటల రూపంలో స్వామివారిని కొలిచారు. స్వామివారికి నిర్వహించారు. ఆకర్షణగా నిలిచిన విఘ్నేశ్వరుని చూడడానికి భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారని కమిటీ సభ్యులు సాయంకాల కార్యక్రమాలు అత్యద్భుతంగా నిర్వహిస్తున్నామని రాబోవు నాలుగు రోజులు సైతం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.



# డిసియం ఢీ కొని ఒక్కరు మృతి





**జహీరాబాద్ నీలగిరి వార్త 12:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హుగ్గెలి గ్రామం వై జాన్షన్ జాతీయ పైన గోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. డిసియం వాహనం స్కూటీని ఢీ కొట్టడంతో స్కూటీ నుజ్జు-నుజ్జు అయింది. డిసియం ద్విచెక్ర వాహనం ను ఢీ కొట్టడంతో స్కూటీ పై వెళ్తున్న వ్యక్తి సంఘటన స్థలం లోనే మృతి చెందాడు. మృతుడు కర్ణాటక రాష్టం బీదర్‌కు చేందిన ఓంకార్ శెట్కార్ (50) గా గుర్తించారు. మృతుడు హుగ్గెలి గ్రామం వై జాన్షన్ వద్ద తన స్కూటీ తో రోడ్డు దాటు తుండగా, హైదరాబాద్ వైపు నుండి జహీరాబాద్ వైపు వేగంగా వస్తు న్నా డీసీఎం ద్విచెక్ర వాహనం ను బలంగా ఢీ కొట్టడంతో స్కూటీ పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అది గమనించిన డీసీఎం డ్రైవర్ డీసీఎం అక్కడే విడిచి పారిపోయాడు. ఈ విషయం తెలుకున్న పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడిని పోస్ట్ మార్టం నిమ్మితం జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరిలించారు.

# బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి కుంకుమార్చన పూజ





**ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి( కొలిపాక శ్రీనివాస్)**
వీరనాయపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని శ్రీ బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి కుంకుమార్చన పూజ జరిపించడం జరిగింది అనంతరం కాలనీలోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో భజనలు కీర్తనలతో కాలనీ అంతా భక్తితో మారు మోగిపోయింది ఈ కార్యక్రమంలో గీత, రాజు. అర్జున్, శ్రీలత, కోమల, సురేష్, మేఘన,బిక్షపతి,సుశీల, శ్రీనివాస్. కావేరి, రమేష్, రమ, రాజు, పుష్ప, ప్రశాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో గణేశుని లడ్డు వేలం

**లడ్డు ప్రసాదం దక్కించుకున్న పాలెపు నాగరాజు ,శిల్ప దంపతులు**



**నీలగిరి వార్త, హుజూర్ నగర్**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మూడవ వార్డులో గణేష్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుని ఉత్సవ పద్ధతిలో గురువారం లడ్డు ప్రసాదం వేలం నిర్వహించారు. 1,18,000 రూపాయలతో రికార్డు స్థాయిలో వేలం పాటలో లడ్డును పాలెపు నాగరాజు,శిల్పా(బాలాజీ స్వీట్ బేకరి) దక్కించుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ వారు లడ్డు తగ్గించుకున్న దంపతులని ఘనంగా సత్కరించి మేళ తాళాలతో వారికి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం భక్తి శ్రద్ధలతో గణనాధుని శోభాయాత్రతో నిమజ్జనం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మూడవ వార్డు ప్రజలు,భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజ్యాంగ కల్పించిన హక్కులను కాల రాయకండి

**భీమ్ ఆర్మీ చీఫ్ అడ్వకేట్ చంద్రశేఖర్ ఆజాద్**







**జహీరాబాద్ నీలగిరి వార్త 12:**
భీమ్ ఆర్మీ చీఫ్ అడ్వకేట్ చంద్రశేఖర్ ఆజాద్ ఇచ్చిన పిలుపు మేరకు, దేశ రాజధాని ఢిల్లీ నడగొట్టుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ గురువారం ఇంద్రా గాంధీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ భీమ్ ఆర్మీ రాష్ట్ర భీమ్ ఆర్మీ రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రశేఖర్ ఆజాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కుల గణాంకలను పూర్తి చేసి, జన ప్రాతిపదికన ఎవరి వాట ఎంతో తేల్చి, వారి జనాభా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని, ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్ కోటాలో ఉన్న కాలీలను వెంటనే భర్తీ చేయాలని, ప్రయివేటు రంగాల్లో, సంస్థల్లో కూడా రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టికల్ 340, 341 ప్రకారంగా క్రిమి లేయర్ వర్తించదని, ఆర్టికల్ 340, 341 కు వ్యతిరేకంగా క్రిమి లేయర్ ను తీసుకొచ్చి రిజర్వేషన్లను తారుమారు చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని, సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగబద్ధం కాకుండా రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేసే విధంగా ఉందని, న్యాయ బద్ధమైన తమ డిమాండ్ లను నెరవేర్చుకుంటే గద్దె దిగమని ఈ సందర్భంగా ఆయన బీజేపీ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నుండి భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్, రాష్ట్ర నాయకులు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, బలరామ్ కాంబ్లే, అదిలాబాద్ జిల్లా నాయకులు షేక్ షకీల్, నిజామాబాద్ జిల్లా నాయకులు అజయ్, రిషి , నిర్మల్ జిల్లా నాయకులు, పాల్గొన్నారు.

# సాయిధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి..

# సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 12**



మునగాల:తెలంగాణ సాయుధ రైతంగ పోరాట అమరవీరుల స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజా పోరాటాలకు పార్టీ కార్యకర్తల సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు, గురువారం మండల కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ప్రచార జాత కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ కార్యాలయం నందు సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జి నందు నిర్వహించిన సభలో వారుమాట్లాడుతూ, నైజాం నవాబు పాలనలో మునగాల పరగాన ప్రాంతంలో ఉప్పుల రామయ్య, చిల్లంచర్ల రఘునాథం లాంటి కమ్యూనిస్టు నాయకులు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి వేలాది ఎకరాల భూములు పంచారని వారి వారసత్వంతో నేటి వరకు మునగాల పరగణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు పుట్టినిల్లుగా నిలిచిందని వారు తెలిపారు, నాటి సాయుధ రైతాంగ పోరాటాన్ని కొంతమంది మత ఛాందసవాదులు వక్రీకరించి విమోచన దినోత్సవం గా ప్రచారం చేస్తున్నారని సాయిధ పోరాటంలో ఎలాంటి పాత్ర లేని వారికి సాయుధ పోరాటం గురించి మాట్లాడే అర్హత లేదని, చరిత్రను వక్రీకరించినంతమాత్రాన నాటి త్యాగాల పోరాట చరిత్ర మాసిపోదని వారి తెలిపారు. ఈ ప్రచార జాతకు చిల్లంచర్ల రఘునాథం కుమారుడు మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ మునగాల కమ్యూనిస్టు సీనియర్ నాయకుడు ఉప్పల లక్ష్మారెడ్డి కుమారుడు ఉప్పుల యుగంధర్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఓరుగంటి రవి, తదితరులు సంఘీభావం తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళాసమైక్యరాష్ట్ర అధ్యక్షురాలు పుస్తెల సృజన, జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు ,కొండ కోటయ్య, దేవారం మల్లీశ్వరి, కంబాల శ్రీనివాస్, సిపిఐ మండలకార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సిహెచ్ సీతారాం, నంద్యాల రామిరెడ్డి, రాఘవరెడ్డి, పాల్గొన్నారు.

# శాంతియుతంగా గణేష్ నవరాత్రులు నిర్వహించాలి

**- మండల వ్యాప్తంగా ఉన్న గణేష్ కమిటీల సభ్యులతో సమావేశం**

**- నిమజ్జన సమయంలో డీజేలు వాడితే కఠిన చర్యలు**

**-మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 12**



గణేష్ నవరాత్రులు మరియు నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా నిర్వహించుకోవాలని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, గణేష్ నవరాత్రి కమిటీసభ్యులకు తెలియజేశారు. మునగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ, పర్యావరణానికి హానిక కలకుండా ఉండే విధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, ఏ గ్రామంలో అయితే గణేష్ విగ్రహాలను ప్రతిష్టించారు అదే గ్రామంలోని చెరువులలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేలా గ్రామాలలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు కుల పెద్దలు సమిష్టిగా సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించుకొని గణేష్ కమిటీసభ్యులకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన నాయకులలో కొందరు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రుల సందర్భంగా పోలీసులు యువకుల పై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ప్రతి గ్రామంలోని పంచాయతీ సెక్రటరీల ద్వారా మండపాలవద్దకు వెళ్లి వారికి దిశా నిర్దేశం చేయాలని ప్రతి ఒక్కరూ సమాజ హితం-సనాతన ధర్మం అనే సిద్ధాంతాన్ని అనుసరిస్తూ ఈ నవరాత్రి కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు, మండల పరిషత్ అధికారి రమేష్ మరియు రెవెన్యూ, వైద్యం, కరెంటు, శాకాలఅధికారులు, అఖిలపక్ష నాయకులు, జిల్లాకాంగ్రెస్ నాయకులు ఎలక నరేందర్ రెడ్డి, విలాస కవిరాజు, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు దేవర వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గన్న నరసింహారావు, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, సిపిఎం నాయకులు సుందరయ్య, గణేష్ విగ్రహ ప్రతిష్ట కమిటీసభ్యులు పాల్గొన్నారు.

# డయల్ 100కు తప్పుడు కాల్స్ చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

**జహీరాబాద్ ఎస్ ఐ ఏం. కాశీ నాథ్**



**జహీరాబాద్ నీలగిరి వార్త 12:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ కు చెందిన గొల్ల దశరథ్ తండ్రి పేరు లక్ష్మయ్య వయసు (42) అనే వ్యక్తి బుధవారం అర్ధరాత్రి 12:30 నుండి 1:00 గంటల సమయంలో వినాయక మండపం నుండి త్రాగిన మత్తులో పోలీసు డయల్ 100 నెంబర్ కి, ఫేక్ కాల్ చేసి పోలీసు వారి సమయము, విధులను దుర్వినియోగపరచినందుకు అతనికి గురువారం జహీరాబాద్ తహసిల్దార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జహీరాబాద్ ముందు హజరు పరిచి అతను సత్ప్రవర్తనగా ఉండటం కొరకు బైండోవర్ చేయడం జరిగిందని జహీరాబాద్ సబ్ -ఇన్స్పెక్టర్ ఏం.కాశీ నాథ్ తెలిపారు. ఈ విధంగా ఎవరైనా 100కు డయల్ చేసి పోలీస్ లకు పేక్ కాల్ చేసినట్లయితే వారి పైన చట్టరీత్యా తగిన చర్య తీసుకోబడునని ఈ సందర్భంగా పోలీస్ లు హెచ్చరించారు.

# వినాయకుడిని దర్శించుకున్న ఎస్ఐ రాము నాయుడు



**జహీరాబాద్ నీలగిరి వార్త 12:**
న్యాల్కల్ మండల వ్యాప్తంగా వినాయక మండపాలు గణనాథుని పూజలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు చేసుకోవాలని హద్నూర్ ఎస్సై రాము నాయుడు ఉత్సవ కమిటీలకు సూచన చేశారు. డీజేలు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవ్వన్నారు. రేజింతల్ గ్రామంలో చత్రపతి శివాజీ సేన యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపాలో పూజా కార్యక్రమంలో హద్నూర్ ఎస్సై రామునాయుడు స్థానిక నాయకులతో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అష్ట ఆయురారోగ్యాలతో వినాయకుని కృప తమపై ఉండాలని ఎస్ ఐ తెలిపారు. గణేష్ మండపానికి సందర్శించడం పట్ల ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు ఎస్సైను అభినందించారు. అనంతరం ఎస్సైను, స్థానిక నాయకులను కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో ఘన సన్మానం చేశారు. అనంతరం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# చేయూత యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: సెప్టెంబర్ 12**
మునగాల:మండలకేంద్రంలోని భవానినగర్ లో రాళ్లబావి సమీపంలో చేయూత యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలు దాసు బూసి జ్ఞాపకార్థం ఆయన భార్య భద్రమ్మ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మునగాల ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, మరియు సామాజిక కార్యకర్త సీనియర్ జర్నలిస్ట్ గంధం సైదులు ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని చేయూత యూత్ కమిటీ సభ్యులు తెలియజేశారు. కార్యక్రమంలో మునగాల గ్రామ మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి గిరి అక్కినపల్లి రవి, దేవినేని నాగేశ్వరరావు, కాసర్ల సీతయ్య, అనంతుల శ్రీను ,పోలంపల్లి ప్రశాంత్ ,సంగిశెట్టి నారాయణ, గరపాకుల నాగరాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కోటమ్మ పార్థివ దేహానికి నివాళులు

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మాజీ మంత్రి రఘురాం, రాష్ట్ర కార్యదర్శి రోషపతి**

**నీలగిరి వార్త, హుజూర్ నగర్**
ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం గండ్రాయి గ్రామంలో మాజీ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ నాయకుడు శీతల శ్రీనివాసరావు మాతృమూర్తి శీతల కోటమ్మ వృద్ధాప్యం తో మరణించడంతో విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి రఘురాం,తెలంగాణ టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి శీతల రోష పతి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొని కోటమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శీతల లక్ష్మీ



నారాయణ, కొటారి ప్రసాద్,శ్రీను, సైదులు, పిచ్చయ్య, నరసింహారావు, లక్ష్మి, వీరబాబు, చిన్న రోశయ్య,మంగ తదితరులు పాల్గొన్నారు.



## నా ఖమ్మం కోసం నేను కు రూ.11 లక్షలకు పైగా సేకరణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 12:**
నా ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమం క్రింద జిల్లాలో ముంపు బాధితుల సహాయార్థం ప్రజల నుండి చేపడుతున్న విరాళం, ఉపయోగ వస్తువుల సేకరణకు మంచి స్పందన వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకుని వినాయక మండపాల వద్ద చేపట్టిన నా ఖమ్మం కోసం నేను కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తున్నట్లు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం క్రింద ఇప్పటివరకు 11 లక్షల 20 వేలకు పైగా సేకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ విరాళంతో పాటు, 7 వేల 419 కిలోల బియ్యం, 1230 జతల బట్టలు, 9 బ్లాంకెట్లు, 75 స్టేషనరీ నోట్ పుస్తకాలు, 2 జతల చెప్పులు, 2 ఇతర వస్తువులు నా ఖమ్మం కోసం నేను కార్యక్రమం క్రింద గ్రామాల నుంచి ముంపు బాధితుల సహాయార్థం సేకరించినట్లు జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎంత చేసినా తక్కువే....

**వరద బాధితులకు నిత్యవసరాల పంపిణీ చేసి పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్సీ కోదండరామ్**

**ప్రజల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 12:**
మున్నేరు వరద బాధితులకు ఎంత సహాయం చేసినా అది తక్కువే అవుతుందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని నయాబజార్ కళాశాల ఆవరణంలో మున్నేరు వరద బాధితుల కోసం హైదరాబాదులో నివసించే "ఖమ్మం మిత్రులు", మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో వరద బాధితులకు ఏర్పాటు చేసిన నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమంలో మొదట ఆయన పాల్గొని బాధితులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం బొక్కల గడ్డ, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాలలో పర్యటించి బాధితుల కష్టాలను ప్రత్యక్షంగా చూశారు. వారితో ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఇలాంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రభుత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే ఇటీవల కాలంలో వాతావరణంలో వస్తున్న మార్పులకు తగిన విధంగా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మున్నేరు వాగు వరద బాధితులు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారని, వారికి తక్షణ సహాయంతో పాటు మనోధైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇంకా సహాయ సహకారాలు అందించే విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని బాధితులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ గోపగాని శంకర్రావు, జిల్లా కన్వీనర్ బాబు, టీఎన్జీవో మాజీ అధ్యక్షులు రంగరాజు, ప్రధాన కార్యదర్శులు అంబటి శ్రీనివాస్ బైరి రమేష్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం నరసయ్య ఖమ్మం మిత్రులు సిహెచ్ వీరారెడ్డి జైపాల్ రెడ్డి కే వెంకటేశ్వర్లు సురేష్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప వరద బాధితులకు బట్టలు పంపిణీ

**పే బ్యాక్ టు ది సొసైటీ ఆధ్వర్యంలో కారుణ్యమూర్తి రెడీమేడ్ కల్లూరు వారి సహకారం**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 12:**
మున్నేరు వరద ముంపుకు గురై సర్వం కోల్పోయిన కరుణగిరి రాజీవ్ గృహకల్ప వరద బాధితులకు గురువారం ఉచితంగా బట్టలు పంపిణీ చేశారు."సిరో మాలంకర క్యాథలిక్ చర్చ్ కల్లూరు మిషన్ కారుణ్యమూర్తి రెడీమేడ్స్ ఉబ్బన రాంబాబు వారి సహాయ సహకారంతో బాధితులకు పే బ్యాక్ టు ది సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పే బ్యాక్ టు ది సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణరావు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ కారుణ్యమూర్తి రెడిమెడ్స్ దాత "ఉబ్బన రాంబాబు" పాల్గొని మాట్లాడుతూ వరద బాధితులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడంలో మానవతా దృక్పథంతో సేవ చేసే అవకాశం కలిగిందని ముంపుకు గురైన బాధితులకు వస్త్రములు పంపిణీ చేయడం చాలా అభినందనీయమన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం సహాయం చేసే గుణం కలిగి ఉండడం ఎంతో సంతోషం అన్నారు. ఈ సందర్భంగా కారుణ్యమూర్తి సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరద బాధితులకు 175 మందికి దుస్తులు చీరెలు, షర్ట్స్, పంజాబీ డ్రెస్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంగం నరసింహారావు యూట్యూబ్ ఛానల్ రాసుకో సాంబ, బొల్లం ఉపేందర్, ఉబ్బన రమేష్, కాశీమల్ల వెంకటేశ్వర్లు (మున్నాభాయ్), పప్పుల వేణుగోపాల్, పాగ యోనా, దామల్ల సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకున్న ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్

**12 లక్షల రూపాయల విలువైన నిత్యావసరాల పంపిణీ**

**బాధితులకు అండగా విస్తృతమైన సేవా కార్యక్రమాలు**

**లయన్స్ జిల్లా గవర్నర్ కోటేశ్వరరావు**





**ఖమ్మం, సెప్టెంబర్ 12:**
మున్నేరు వరద ముంపుకు గురైన బాధితులకు ఖమ్మం లయన్స్ క్లబ్ అండగా నిలిచింది. లయన్స్ క్లబ్, ఖమ్మం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు, గెల్లా శ్రీరామ్ లు గత కొన్ని రోజులుగా నగర వరద బాధితులకు నిత్యావసరాలు అందజేస్తూ తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా లయన్స్ జిల్లా గవర్నర్ కోటేశ్వరరావు సహకారంతో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ నుండి అందిన వరద ముంపు రిలీఫ్ ఫండ్ ను స్థానిక వాసవి గార్డెన్ లో దాదాపు 12 లక్షల రూపాయల విలువైన నిత్యావసర వస్తువులతో పాటు దుప్పట్లను ముందుగా ఎంపిక చేసిన వరద బాధితులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ వరద ముంపు బాధితులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. తమ క్లబ్ సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి, మాజీ లయన్స్ గవర్నర్లు తీగల మోహన్రావు, ఆచవరపు రాఘవరెడ్డి ధారా కృష్ణారావు, వైస్ జిల్లా గవర్నర్ వి ప్రసాద్, డీసీఎస్ శివశంకర్ సింహాద్రి, డీసిటీ తుమ్మలూరి మురళీధర్ రెడ్డి, ఆర్ సి డాక్టర్ డిపిసి రావు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రముఖులు చిన్ని కృష్ణ రావు, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి ఆర్తి గోవిందరావు, ఖమ్మం లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరద పంపు ప్రాంతాలలో కేంద్ర బృందం పరిశీలన





**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 12:**
ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందం గురువారం రెండో రోజు జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కెపి. సింగ్ నేతృత్వంలో మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప, ఎస్కె. కుష్వాహ, టి. నియాల్ కన్సన్, డా. శ్రీ శశివర్ధన్ రెడ్డి లతో కూడిన కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాలో పర్యటించింది. మొదటి బృందం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి రాజీవ్ గృహకల్ప, ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్ మున్నేరు బ్రిడ్జి, మోతీనగర్ ప్రాంతాల్లో, రెండో బృందం ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం, తల్లంపాడు-తెల్దారుపల్లి, తనగంపాడు, నగరంలోని ప్రకాష్ నగర్ లలో పర్యటించి, భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది. ముంపు ప్రాంతాల్లో తిరుగుతూ, మున్నేరు ఉధృతిని, ప్రవాహం ఏ మేరకు వచ్చింది, ప్రవాహం ఎంత సమయం మేర నిలిచింది, నష్ట వివరాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందానికి వివరించారు ఎం దెబ్బతిన్న ఇండ్లు, సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం కలిసి, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గనులు, భూగర్భ ఖనిజాల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ పర్యటించారు. భారీ వర్షాలు, వరదల విధ్వంసాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించినట్లు, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా ఆరోజు విలయాన్ని కళ్ళకు కట్టినట్లు అర్థం అవుతుందని, జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు కేంద్ర బృందానికి నాయకత్వం వహించిన కల్నల్ కే.పి. సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిలేష్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, ఆర్డీవోలు జి. గణేష్, రాజేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవ కుటుంబాలకు ఎంపీ వద్దిరాజు సాయం

**50 వరద బాధిత కుటుంబాలకు రేషన్ కిట్లు అందజేత**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్, 12:**
మున్నేరు వరద ప్రవాహంలో నిరాశ్రయులైన శ్రీ వైష్ణవ కుటుంబాలను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పెద్దమనసుతో ఆదుకున్నారు. సుమారు 30 కుటుంబాలకు నెలకు సరిపడా కిరాణ సామాగ్రి కిట్లు అందజేశారు. బాధిత కుటుంబాల దుస్థితిని శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి రాష్ట్ర కమిటీ ప్రతినిధులు హైదరాబాద్ లో ఎంపీ రవిచంద్ర ను కలిసి ఆయనకు వివరించారు. ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ.. వినతి పత్రాన్ని అందజేశారు. ఎంపీ రవిచంద్ర ఆదేశాల మేరకు ఆయన క్యాంపు కార్యాలయ సిబ్బంది గురువారం ఖమ్మంలో వాటిని బాధితులకు అందజేశారు. ఇప్పటికే ఎంపీ రవిచంద్ర ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మున్నేరు నదీ ప్రవాహంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు సుమారు 3 వేల రేషన్ కిట్లు అందజేశారు. వరద ప్రభావానికి నిరాశ్రయులైన ఖమ్మం జర్నలిస్టులను సైతం ఆదుకున్నారు. శ్రీ వైష్ణవ కుటుంబాలకు సైతం ఆయన పెద్ద మనసుతో ఆదుకోవడంలో పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ సయ్యద్ ఇస్మాయిల్, శ్రీ వైష్ణవ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు తిరునగరి వెంకటరమణ, తెలంగాణ ఉద్యమకారుడు వద్దిరాజు యువసేన సభ్యులు నానబాల హరీష్, ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్, తరుణ్, అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన టివైజెఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు

**నీలగిరి వార్త /సెప్టెంబర్ 12నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**



మిర్యాలగూడ నూతన సబ్ కలెక్టర్ ని టివైజెఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు టివైజెఎఫ్ తరుపున నోటే బుక్స్,పెన్నులు అందజేశారు ఈ సందర్భంగా టివైజెఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి లు బంధనకంటి శంకర్,జడ సైదులు యాదవ్ ఉపాధ్యక్షుడు పుట్టలమధు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందే విదంగా, జర్నలిస్ట్ల సమస్యలు పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు,తోట మహేష్, ,శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## సకల దేవతల గణాలకు గణపతి విగ్నేశ్వరుడు

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజాద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్**



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
పట్టణంలోని స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ కుంభం రేణుక రాజేందర్ ఆధ్వర్యంలో తులసమ్మ హొటల్ ప్రాంతం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ పట్టణ ప్రజలంతా భక్తి శ్రద్ధ లతో గణపతి నవరాత్రులు జరుపుకోవాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో 7 వ వార్డు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్ని దానాల కన్న అన్న ప్రసాదం గొప్పది

**గణేష్ ఉత్సవాల్లో భాగంగా అన్న ప్రసాదం చేయించిన ఉప్పల**



**నీలగిరి వార్త,**
అన్ని దానాల కన్న అన్న ప్రసాదం గొప్పది అని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు అన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మల్కాజ్‌గిరిలోని %యానూఔ ఔయాూయాజజు %కంపెనీలో టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు అన్న ప్రసాదం చేయించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి అని ఆ గణనాథుని ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఆయన అన్నారు.కార్మికులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నరహింహ శోభన్ బాబు సుధాకర్ ,ధనరాజ్,అనిల్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి

**కేంద్రం రూ.10వేల కోట్ల ప్యాకేజీని ప్రకటించాలి**

**పరిహారం పెంపుదల చేయాలి**

**కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**




**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 12:**
తెలంగాణలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఓదార్పు మాటలకు కేంద్రం పరిమితం కాకుండా తక్షణ సాయంగా రూ.10వేల కోట్లను ప్రత్యేక ప్యాకేజీగా ప్రకటించి తక్షణం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. వరదల సాయం పెంపుదల చేయాలని, జాతీయ విపత్తుగా గుర్తించాలని సిపిఐ -ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన -సాంబశివరావు మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో ఆగస్టు 30, 31 తేదీలలో రికార్డు స్థాయిలో వర్షం కురిసిందని దీంతో తెలంగాణలోని పలు ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నష్టం -వాటిల్లిందన్నారు. మున్నేరు. ఆకేరు పరివాహక ప్రాంతంలోని నివాస గృహాలు, వ్యవసాయ భూములు దెబ్బతిన్నాయన్నారు. ఆకస్మాత్తుగా -వరదలు రావడంతో కట్టు బట్టలతో ప్రజలు బయటపడ్డారని సాంబశివరావు తెలిపారు. నది పరివాహక ప్రాంతాల్లో భూములు సాగుకు పనికి రాకుండాపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరదల్లో నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ -వరదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు. వరదలు సంభవించినప్పుడు నష్టం అంచనా -అశాస్త్రీయంగా ఉందని నష్టపోయిన ప్రజలకు కనీస ఊరట కలిగించే రీతిలో పరిహారం లేదన్నారు. ఎకరం పంట నష్టం జరిగితే రూ.10వేలు ప్రకటించిన ప్రభుత్వం అసలు సాగుకు పనికిరాకుండాపోయిన భూములకు రూ.10వేలు ఏ మూలకు సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. -ఎకర పంటకే ఇప్పటికీ రూ. 25వేల నుంచి రూ.40వేల వరకు ఖర్చు చేశారని రూ. 10 వేలు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేయడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. పెట్టుబడి ఆధారంగా పరిహారం ప్రకటించాలని ఇంట్లో వస్తువులు, జరిగిన నష్టాన్ని బట్టి పరిహారం ఇవ్వాలని పూర్తిగా దెబ్బతిన్న ఇండ్ల స్థానంలోనే ఇందిరమ్మ ఇండ్లను, ముంపుకు గురికాని ప్రాంతాలలో కేటాయించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. సాగుకు పనికి రాకుండాపోయిన భూములకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులతో అంచనా వేయించి పరిహారం ప్రకటించాలన లేదంటే ప్రభుత్వమే సాగుకు లాకి అయ్యేవిధంగా భూములను తయారు చేసి ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఇండ్లు -నష్టపోయిన వారికి రూ. 30 వేల పరిహారం ఇవ్వడంతో పాటు పేదలకు రెండు నెలల పాటు నిత్యావసర వస్తువులను అందించాలని, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు భరించేవిధంగా చర్యలు తీసుకోవాలని సాంబశివరావు కోరారు. రూ.10వేల కోట్ల ప్యాకేజీని కేంద్రం ప్రకటించని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయన ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు చెరువులకు గండ్లు పడ్డాయని గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాగర్ కాలువకు -ఎరువులు, విత్తనాలు ఉచితంగా అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సానుభూతి మాటలకు పరిమితమై పరిహారం ప్రకటించకపోతే మరోసారి పడిన గండ్లను పూడ్చి వేయాలని గడిచిన మూడు రోజులుగా వాతావరణంలో మార్పు వచ్చిందని ఈ మార్పును సద్వినియోగం చేసుకుని గండ్లను పూడ్చి త్వరిత గతిన సాగునీటిని అందించేందుకు కాలువలకు నీటిని వదలాలని ఆయన కోరారు. పూర్తిగా నష్టపోయిన రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేసి పాలనను స్తంభింపజేస్తామని సాంబశివరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ -సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, బిజి క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు సిహెచ్ సీతామహాలక్ష్మి, అజ్మీర రామ్మూర్తి, మిడికంటి వెంకటరెడ్డి, దండు ఆదినారాయణ, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, పలువురు మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# విద్యానగర్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**పలు చోట్ల వినాయక విగ్రహాలు నెలకొల్పిన వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్**





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

విద్యానగర్‌లో నెలకొల్పిన వినాయక విగ్రహాల వద్ద నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. విద్యానగర్ లో నవత ట్రాన్స్‌పోర్ట్ పక్క సందులో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద గురువారం నాడు నిర్వహించిన కుంకుమ పూజలో ముఖ్య అతిధిగా వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. తన్నీరు శ్రీలత డా. తన్నీరు రామ్ ప్రసాద్ బేబి తన్నీరు షర్మిల పద్మిణి కూచిపుడి నృత్యకారిణి, డాక్టర్ శ్రీలత, నరేష్ రెడ్డి, పిశిక వీరయ్య, ముప్పారపు విద్యాసాగర్, కస్తూరి రమేష్, ముప్పారపు బాబూరావు, దాసరి రమేష్, బీరెల్లి శేషిరెడ్డి, అర్రూరి నరేష్, పిల్లుట్ల రవి, నారగాని శ్రీనివాస్, సామా నవీన్ రెడ్డి, బొబ్బ కుశలవ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శోభయాత్ర ఏర్పాట్లపై గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శోభయాత్ర పై అధ్యక్షులు నీల రవికుమార్ రెవెన్యూ పోలీస్ మండప నిర్వాహకులతో గురువారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీల రవికుమార్ మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు సహకరించి శోభయాత్ర విజయవంతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా సిఐ నరసింహులు ఎస్సై రమేష్ మాట్లాడుతూ అందరి సహకారం తీసుకొని శోభయాత్రని విజయవంతంగా జరుపుకోవడానికి ప్రయత్నం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ జమీల్ మున్సిపల్ ఏఈ రాజు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 13 నుండి 17 వరకు విద్రోహ దినంగా జరపాలి

**సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్**




నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సెప్టెంబర్ 13 నుండి 17 వరకు విద్రోహ దినంగా జిల్లా వ్యాప్తంగా జరపాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్రపుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్ అన్నారు. నిజాం ప్రభు భూస్వాముల, జాగీర్ దారుల, దేశముఖ్ల ద్వారా నిరంకుశ పాలను కొనసాగుతున్న సమయంలో కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజా పోరాటాలు పెల్లుబికాయన్నారు. దొరలకు,వారి గుండాలకు వ్యతిరేకంగా గుతపల సంఘం ఏర్పాటు చేసి సుమారు 3 వేల గ్రామాలను విముక్తి చేసి భూస్వాముల నుండి 10 లక్షల భూమిని పేదలకు పంపకం చేయడం జరిగిందని చెప్పారు. ఈ క్రమంలో ఖాసీం రాజీవి అకృత్యాలకు అడ్డు అదుపు లేకపోయిన సమయంలో విరోచితమైన సాయుదా పోరాటంలో 4000 వేల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. 1948-సెప్టెంబర్-17 తారవాత కమ్యూనిస్టులపై ఆనాటి పాటేల్, నెహ్రూ సైన్యాలు విరుచుకుపడి అనేక దాడులు మహిళలపై అత్యాచారాలు, ప్రజలను ఊచకోత కోశారని అన్నారు. అందుకే ఇది సెప్టెంబర్-17 విముక్తి కాదు, విమోచన కాదు మామ్మాటికీ విద్రోహ దినం అన్నారు.జిల్లా వ్యాప్తంగా వాడవాడనా గ్రామ గ్రామాన సెప్టెంబర్ 17 విద్వజనం సభలను జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు,పోలేబోయిన కిరణ్, వి. నరసింహారావు , పెద్దింటి అశోక్ రెడ్డి,బండి రవి, సామా నర్సిరెడ్డి , బాణాల వినోద్ రెడ్డి, మందడిశ్రీధర్ వీరబోయిన లింగయ్య, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప యూత్‌కు శాశ్వత విగ్నేశ్వరుని దాతగా మహేశ్వరం శ్రీధర చారి

**అయ్యప్ప నగర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు**
**ఐదవ రోజు సామూహిక దంపతులతో యజ్ఞం**
**భారీ గణనాధునితో అయ్యప్ప యూత్ మండపం**
**మధ్యాహ్నం అన్నదానం**
**సాయంత్రం వివిధ సంస్కృతిక కార్యక్రమాలు**
**ప్రత్యేకంగా అలంకరించిన మండపం**
**చూపరులను ఆకట్టుకుంటున్న వినాయకుడు**
**నీటిలోని వినాయకుడు ఆకర్షణ నిలిచిన మండపం ముందు వినాయకుడు**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆరవ రోజు అనంతరం వైభవంగా స్వామి వారికి అర్చనలు అభిషేకాలు పూజలు నిర్వహించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పట్టణానికి చెందిన స్వర్ణకారుడు మహేశ్వరం శ్రీధర్ ఆచారి విగ్రహ శాశ్వత దాతలుగా కొన సాగుతున్నారని కమిటీ సభ్యులు తెలిపారు .ఈ సందర్భంగా గురువారం మండపం వద్ద దంపతులచే యజ్ఞాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మహేశ్వరం శ్రీధర చారి మాట్లాడుతూ యువత కలిసికట్టుగా నవరాత్రులు పూజలు నిర్వహించి భక్తి భావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.అనంతరం భక్తులకు అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం శ్రీధర్ ఆచారి పదవ వార్డు, కౌన్సిలర్ జయప్రకాశ్ నారాయణ, ఎనిమల రమేష్, ఉడుత మహేష్ యాదవ్, రామావత్ వంశీ ,డాక్టర్ కేతావత్ సాయి, రామావత్ అభిలాష్, మహిళా భక్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండలరావు నగర్‌లోని గణపతికి ఘనంగా పూజలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**గణపతి పప్పా మోరియా అంటూ మారుమోగిన ప్రాంగణం**
**తగ్గని భక్తుల రద్దీ మండపాన్ని దర్శిస్తున్న గ్రామాల నుండి భక్తులు**
**అంగరంగ వైభవంగా బ్రాహ్మణ పురోహితులచే పూజలు**
**కోరికలు నెరవేర్చాలని వేడుకున్న భక్తులు**
**ప్రత్యేక ఏర్పాట్లు చేసిన కమిటీ**
**మధ్యాహ్నం అన్నదానం**
**సాయంత్రం భజనలు కోలాటాలు**

దేవరకొండ నీలగిరి వార్త





దేవరకొండ పట్టణంలోని కొండలరావు నగర్‌లో ప్రతిష్టించినటు వంటి విఘ్నేశ్వరుని వద్ద గురువారం ఆరవ రోజు ఆలయ కమిటీ వాంకునావత్ వాలి తౌర్య నాయక్, దంపతులచే విఘ్నేశ్వరునికి మండప పురోహితుడు గంప శశి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఆరవ రోజు ఉదయం పూజా కార్యక్రమాలతో .భక్తులకు ప్రజలకు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాగణపతికి మొదటి పూజ సర్వలోకాలలో జరుగుతుందని ఆయనకు మొదటి పూజ చేయడం ద్వారా అంతా శుభం జరుగుతుందని తెలిపారు చిన్నారులకు విద్యా ప్రాప్తి రైతులకు పంటలు బాగా సమృద్ధిగా పండుతాయని వ్యాపారులకు వ్యాపారం సమృద్ధిగా కొనసాగుతుందని అందుక గణపతిని పూజించి మొక్కులు తీర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కేతావత్ హనుమ నాయక్, వాంకునవత్ లిమ్యా నాయక్, కేతావత్ వనిపాల్ ,రాధాకృష్ణ, కేతవత్ మున్నా, వాంకునావత్ తౌర్య, నూతనగంటి రామలింగం, సముద్రాల శ్రీనివాస్, వెంకటయ్య ,ఈశ్వరయ్య, హరిలాల్ ,సుభాష్ ,మకట్లాల్, ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గణపతి పూజలు

**లడ్డు ప్రసాదం అందజేసిన దొడ్డి వెంకటేశ్వర్లు దొడ్డి సుధాకర్**
**లడ్డు దాతలను సన్మానించిన ఆలయ కమిటీ**
**మహిళా భక్తులచే కోలాటాలు నృత్యాలచే లడ్డుని ఎత్తుకొని స్వామివారికి సమర్పించిన భక్తులు**
**మధ్యాహ్నం అన్నదానం**
**అంగరంగ వైభవంగా పూజలు**
**ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్యం శిష్య బృందం వేదమంత్రాలతో దేవాలయం మారు మోగింది**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆరవ రోజు రోజు విగ్నేశ్వరునికి దంపతులు భక్తులు పూజలు నిర్వహించారు. స్వామివారికి లడ్డు ప్రసాదాలను దొడ్డి వెంకటేశ్వర్లు, దొడ్డి సుధాకర్ లో దేవాలయంలో భక్తుల భజనలతో స్వామివారికి సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారికి లడ్డు ప్రసాదాన్ని అందించడానికి తమకు అవకాశం కల్పించిన కమిటీకి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు ఎంతో పవిత్రమైన స్వామివారికి ఇష్టమైన లడ్డును దంపతులచే సన్మానం చేయించి దేవాలయంలోని విఘ్నేశ్వరుని వద్ద అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు , దొడ్డి వెంకటేశ్వర్లు ,దొడ్డి సుధాకర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్నేశ్వరుని నిమజ్జనం

**విగ్నేశ్వరుని లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న అందుగుల వెంకటేష్ పూజా దంపతులు**
**భగవంతుని ప్రసాదంగా స్వీకరిస్తా**
**20,516 కు దక్కించుకున్న భక్తుడు**



దేవరకొండ నీలగిరి వార్త

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎస్సీ కాలనీలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని ముందు ఉంచిన లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించారు. కాలనీకి చెందిన అందుగుల వెంకటేష్-పూజ దంపతులు రూ. 20,516లకు లడ్డూ ను దక్కించుకున్నారు. అనంతరం విగ్రహాన్ని వైభవంగా ఊరేగించి నిమజ్జనం కోసం శ్రీశైలంకు వెళ్లారు. కార్యక్రమంలో వెంకటేష్, వస్కుల శ్రీను, తిరుపతయ్య, బాలకృష్ణ, ప్రవీణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయంలో వినాయకుడి లడ్డు అందజేత



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయంలో గురువారం ఆలయ అధ్యక్షులు ఇల్లందుల శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి దొడ్డి సుధాకర్ లు స్వామివారికి లడ్డూలను బహుకరించారు. ఈ సందర్భంగా భక్తులచే అంగరంగ వైభవంగా స్వామివారి లడ్డును ఊరేగింపు ద్వారా ఆలయానికి తీసుకువచ్చి విఘ్నేశ్వరుని వద్ద సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాభాగ్యం దక్కించిన ఆ విఘ్నేశ్వరునికి కృపకు పాత్రులు అవు తామని తెలిపారు. ఆధ్యాంతం భక్తి పరవశంతో దేవా లయం మారిపోయింది. లడ్డును అందించిన కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనం తరం దేవాలయంలో అన్నదానం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పానుగంటి మల్లయ్య, కోశాధికారి కర్నాటి జనార్ధన్, దొడ్డి వెంకటేశ్వర్లు, దొడ్డి సుధాకర్, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ,అల్వాల్ రెడ్డి, కృష్ణారెడ్డి ,జయపాల్ రెడ్డి,ఇమ్మడి భద్రయ్య, ఇల్లెందుల బుచ్చి రాములు, కర్నాటి వెంకన్న, గట్టు మోహనయ్య, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ .రాము చౌహాన్ ను దేవాలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు సేవించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి మరణం సిపిఎం ఉద్యమానికి తీరని లోటు

**జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

నీలగిరి వార్త

ఆగష్టు నెల 19 నుండి చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు సిపిఐఎం ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సిపిఐఎం భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆకస్మిక మరణం సిపిఎం పార్టీ ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థి దశ నుండి ఈరోజు వరకు విరామం ఎరగక విప్లవ సాధన కోసం అనేక ఉద్యమాల రూపకల్పన చేస్తూ ప్రత్యక్ష పోరాటాల్లో భాగస్వాములై సమ సమాజ స్థాపన కోసం సాగిన ఏచూరి ప్రస్థానం చిరస్మరణీయమని అన్నారు. వారి ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు అందరూ అలుపెరుగని పోరాటాలు ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, దండ వెంకటరెడ్డి, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, కొప్పుల రజిత, జిల్లపల్లి నరసింహారావు, మద్దెల జ్యోతి, మేకన బోయిన శేఖర్, సైదమ్మ, చిన్నపంగా నరసయ్య, నాయకులుములకలపల్లి రాములు, వల్లపు దాసు సాయికుమార్, చెరుకు సత్యం, ఎం రాంబాబు, కోడి ఎల్లయ్య, షేక్ జహంగీర్, దండ శ్రీనివాస్ రెడ్డి, బొమ్మిడి లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## టీచర్ల బోధన పై ఆరా!!

### టీచర్ల బోధనపై విద్యార్థులకు అడిగి తెలుసుకున్న కిరణ్మయి ఐఏఎస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బుదవారం రోజు పెద్ద ఏక్లార గ్రామ శివారులో ఉన్న గురుకుల పాఠశాల ను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఐఏఎస్ తనిఖీ చేశారు. పాఠశాలలో తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల కోసం వండిన అన్నం తిని రుచి చూశారు. భోజనం నాణ్యతగా పెట్టాలని, అదేవిధంగా క్యాంపస్ మొత్తం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శానిటేషన్ సరిగా లేదని, మరో సారి తనిఖీకి వచ్చినప్పుడు శానిటేషన్ సక్రమంగా చేయించాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్లనే విద్యార్థులు అనారోగ్యం పాలు అవుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలి అధికారులను ఆదేశించారు. భోజనం, వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. టీచర్ ల బోధన పై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ ఏం.డి ముజీబ్, ఎంపీడీవో రాణి, గిర్ధవార్ శంకర్, గ్రామ పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బోయినపల్లి మండలం లోని అనంతపల్లి నరసింహపల్లి అంగన్వాడీ కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడి సిబ్బంది నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకు చిత్రపటాల ఆధారంగా కథను ఏ విధంగా చెప్తారు వివరించడం జరిగినది అంగన్వాడి కేంద్రాలు కేవలం పోషకాహారం మాత్రమే ఇచ్చే కేంద్రాలు కాదని ఇక్కడ పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు కూడా సిలబస్ ఆధారంగా చెప్పడం జరుగుతుందని తల్లులకు అవగాహన కల్పించడం జరిగినది ఈఅవగాహన ద్వారా పిల్లలలో స్వీయ నియంత్రణ భాషాభివృద్ధి జరుగుతుంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మూడు నుండి ఆరుసంవత్సరాల పిల్లలని అంగన్వాడికి పంపాలని తల్లులను ప్రోత్సహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల ఏఎన్ఎం ఆశ అంగన్వాడి టీచర్లు భారతి అంజలి తల్లులు గర్భిణి స్త్రీలు పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై వాహనాల తనిఖీ మద్యం తాగిన వారికి బ్రీత్ అనలైజర్ టెస్టులు

### హెల్మెట్ ధరించని వారికి జరిమానా టౌన్ సిఐ వీరప్రసాద్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని మూలవాగు బ్రిడ్జిపై గురువారం సాయంత్రం టౌన్ సిఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు మద్యం తాగిన వారికి బ్రీత్ అనలైజర్ టెస్టులు నిర్వహించారు హెల్మెట్ ధరించిన వారికి జరిమానా విధించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని కోర్టులో హాజరు పరుస్తామని హెల్మెట్ ధరించిన వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుందని ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనియెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ రమేష్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు సిబ్బంది ఉన్నారు.

## మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏడవ జాతీయ పోషణ మాసం









కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గురువారం రోజున మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏడవ జాతీయ పోషణ మాసంలో భాగంగా కే.జీ. బీ.వీ. టెక్రియల్, జెడ్.పి.హెచ్.ఎస్. టేక్రియల్ పాఠశాలల విద్యార్థులకీ రక్తహీనత పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తహీనత పట్ల విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తూ రక్తహీనతను తగ్గించుటకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదే విధంగా కలెక్టర్ మాట్లాడుతూ కిషోర్ బాలికలు రక్తహీనత లేకుండా పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని తగిన వైద్య పరీక్షలు చేసుకోవాలని, అవసరమైన చికిత్సలు తీసుకోవాలని సూచించారు. అలాగే అన్ని పాఠశాలలో కిషోర్ బాలికలకు తగిన పరీక్షలు ఎప్పటికప్పుడు చేస్తూ ఉండాలని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 363 మంది విద్యార్థినులకు రక్తహీనత పరీక్ష చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ, వైస్ చైర్మన్ అనిత, బి డబ్ల్యు బావయ్య డిఎంహెచ్వో చంద్రశేఖర్, డి.ఈ.ఓ రాజు, సిడిపిఓలు, సూపర్వైజర్లు హెల్త్ డిపార్ట్ స్టాప్ ఒంగోలు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంజీరా డిగ్రీ ,పీజీ కళాశాల గణేష్ నిమర్జన శోభాయాత్ర







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వినాయక చవితి పండగ సందర్భంగా మంజీరా డిగ్రీ %డ% పీజీ కళాశాలలో ఘనంగా పూజలు అందుకున్న వినాయకుడు బుధవారం రోజున నిమజ్జన శోభాయాత్ర విద్యార్థుల ఆటపాటలతో డీజే బ్యాండ్ బాజాల చప్పుల్లతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర తో గంగమ్మ ఒడికి చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ సత్య నారాయణ ప్రారంభించారు. అనంతరం కాలేజీలో విద్యార్థుల తరపున మరియు కళాశాల అధ్యాపకుల తరపున డ్రా పద్ధతిలో లడ్డూను నాయకులు రంగా రమేష్ గౌడ్ తీశారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలందరి పైన గణపయ్య ఆశీస్సులు ఎల్లవేళలా అందించి ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు మరియు లక్కీ డ్రా లో గెలుచుకున్న లడ్డు ప్రసాదం చాలా మంచి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యనారాయణ, డైరెక్టర్ సురేష్ గౌడ్ మరియు అధ్యాపక బృందం గంగ, నర్సింలు, రవీందర్, సంతోష్, ప్రసాద్, సురేష్, నగేష్, నవీన్, రవి, జావిద్ మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు: కైలాస్ శ్రీనివాసు రావు





నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిరిసిల్ల రోడ్‌లోని సంతోషి ఆదర్శ సంఘం గణేష్ మండలి ఆధ్వర్యములో అన్నదానంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ మరియూ గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## 1236 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం



### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1236 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న మరియూ భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు మరియూ అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కరీంనగర్ వాస్తవ్యులు కొడిత్యాల శాంత కుమారులు కోడళ్లు విజయలక్ష్మి చంద్రశేఖర్ మరియూ శశిధర్ రజిత మరింగంటి గిరిధరాచార్య మాధవి ముంబాయి వాస్తవ్యులు నడిమెట్ల ఎల్లప్ప భారతి కుమారుడు కూతుళ్లు వివేక్ సద్గుణ మరియూ స్వప్న శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివుడు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర రామడుగు శిరీష సాయిచంద్ర రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ చల్లా సత్తయ్య పొలాస రాజేందర్ మహమ్మద్ మెహ్రాజ్ బట్టు వినోద్ కుమార్ నేరేళ్ళ కిష్టయ్య పాల్గొన్నారు.

## చెక్కపల్లి పెద్దమ్మ గుడిలో సీసీ కెమెరాలు ఏర్పాటు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిది

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయి సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి..

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో సీసీ కెమెరాలను ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు చెక్కపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడి లో 7 సీసీ కెమెరా లు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రతీ గ్రామం లో ముఖ్య స్థలాల వద్ద సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణ లో సీసీ కెమెరా లు ప్రముఖ పాత్ర వహిస్తాయి అని కెమెరా లు ఏర్పాటు చేసి నేర నియంత్రణలో పోలీస్ శాఖకి సహకరించాలి అని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ ఎస్సై మారుతి ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య నగర్ ఐడియల్ ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కల్చరల్ పోగ్రాం






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ సుబ్రహ్మణ్య నగర్‌లో ఐడియల్ ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణనాథుని వద్ద కల్చరల్ పోగ్రాం సాయింత్రం నిర్వహించారు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు గణేశు ని పాటలు జానపద గేయాల ఆటపాటలుతో ప్రజలను ఆకట్టు కున్నారు యూత్ సభ్యులు మరియు కాలనీవాసులు అందరూ హాజరై విజయంతవం చేశారని నిర్వకులు మొట్టల మహేష్ తెలిపారు మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు మరియు వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్స్ ఐడల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పుల్లురి ఉపేందర్‌ని సన్మానించిన ఉప్పల శ్రీనివాస గుప్తా

### లయన్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320డి రీజనల్ చైర్ పర్సన్



నీలగిరి వార్త

రీజియన్ 1 గా ఎన్నికైన ఉపేందర్ ను చంపాపేట లోని వారి నివాసంలో కలిసి సన్మానించిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ లో ఆయన సేవలు గుర్తించి రీజనల్ చైర్ పర్సన్‌గా ఎన్నిక కావడం అభినందనీయం అని ఆయన అన్నారు. మును ముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని మంచి స్థానంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ అన్నదానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని భగవంతరావునగర్ శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో కుంకుమ ఘనంగా పూజ కార్యక్రమం నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు అనంతరం శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వడ్లూరి నరేష్ రాపెల్లి సాయి కుమార్ రాజురి వినయ్ రేగుల శ్రీకాంత్ రామకృష్ణ కేశవులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాలను ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన రాగం నాగేందర్ యాదవ్

### గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గణేష్ కమిటీ నిర్వాహకులు కార్పొరేటర్ గారిని శాలువా కప్పి సత్కరించారు. మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు వడ్డించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది నుండి ప్రతి ఒక్కరు ఈకో ఫ్రెండ్లీ గణపయ్యను ప్రతిష్టించాలని కోరారు. భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ నగర్ కాలనీ: సుదర్శన్ నగర్ యూత్ ప్రెసిడెంట్ రమేష్ ఇప్ప, నర్సింహా ఇప్ప, మాచెందర్, రాజేందర్ చారీ, అర్జున్ కుమార్, రమా, యశోద, నర్సమ్మ, అరవింద్, చిన్న, రాహుల్, అభిషేక్, శశాంక్, చరణ్, శ్రేయంత్, నిఖిత్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు. బాపు నగర్: బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుధాకర్, రాజు, కృష్ణ, రమేష్, కార్తీక్, ఎశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఎంసిపిఐ(యు) నివాళి




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

రాజకీయవేత్త, పీడిత వర్గాల ప్రియతమ నేత,సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల ఎంసిపిఐ(యు) ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుంది. అనారోగ్యం తో పోరాడుతూ ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణించారన్న వార్త భారత వామపక్ష శ్రేణులను, శ్రామిక వర్గ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మరణం వామ పక్ష,ప్రజాతంత్ర ఐక్య ఉద్యమాలకు తీరని లోటు. దేశంలో పాలక వర్గాలు ప్రజల మధ్యన కుల మత తత్వాలు బలంగా రుద్దుతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రజలను చైతన్యపరిచి దోపిడీ,అవకాశవాద రాజకీయ విధానాలను ఎండగట్టే ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేసే సమయంలో కామ్రేడ్ ఏచూరి మరణం తీరని నష్టం. దేశ రాజకీయాలలో వామపక్ష రాజకీయ నేతగా క్రియాశీలక పాత్ర పోషించిన ఏచూరి ప్రస్తుత దేశ రాజకీయ పరిణామాలలో ఆయన లేని లోటు తీవ్ర నష్టం. అనారోగ్య మరణానికి ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ, మియాపూర్ డివిజన్ కమిటీ, కార్యదర్శులు మైదం శెట్టి రమేష్, ఇస్లావత్ దశరథ్ నాయక్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సిపిఎం శ్రేణులకు,వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.

## కుక్క కాటుకు గురైన వ్యక్తికి ప్రభుత్వం 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి

### బిఆర్ఎస్ యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ వికారాబాద్ నియోజకవర్గంలోని పులమద్ది గ్రామంలో తూర్పు కిష్టయ్య కు కుక్క కరవడంతో వారి ఇంటికి వెళ్లి గ్రామ నాయకులతో కలిసి పరామర్శించి 1500 రూపాయల ఆర్థిక సహాయం మరియు పూర్తిస్థాయి వైద్య సహాయం కి మాట ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుక్క కాటుక గురైన మనుషులందరికీ ప్రభుత్వం వెంటనే 25 వేల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించవలసిందిగా అదేవిధంగా ఆర్టికల్ 21 లోపల ఉన్న రైట్ టు లిబర్టీ రైట్ టు ప్రొటెక్షన్ ఆఫ్ లైఫ్ ఆటంకానికి ఇన్ డైరెక్ట్ గా అధికారుల నిర్లక్ష్యమే కాబటి కుక్క కాటుకు గురైన వ్యక్తులకు క్షమాపణ పత్రం కూడా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. కాబట్టి ఇప్పటికే ఇప్పటికైనా ప్రజలను కుక్కల భారం నుంచి రక్షించవలసిందిగా ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు వెంకటేషం గౌడ్ మాజీ ఎంపిటిసి నరసింహులు రాములు సురేష్ సత్యం లక్ష్మీకాంత్ రెడ్డి జంగయ ఇతరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్‌లో భూమి కోల్పోయిన రైతులకు డబ్బులు వద్దు భూమి కావాలి

### ప్రభుత్వానికి భేరి రామచందర్ యాదవ్ విజ్ఞప్తి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర బి సి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ , ముఖ్య సలహాదారు కృష్ణారావు ఆధ్వర్యంలో ఐటి శాఖ అసెంబ్లీ వ్యవహారాల శాఖ మాత్యులకి ఆ రీజినల్ రింగ్ రోడ్‌లో రైతుల భూములు కోల్పోయిన వారికి భూమికి భూమి ఆ జిల్లాలో గాని మండలంలో గాని ఇవ్వాలని మెమోరాండం సమర్పించారు. 11. 9. 2024 రోజున తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు ముఖ్య సలహాదారు కృష్ణారావు ఆధ్వర్యంలో రీజినల్ రింగ్ రోడ్ లో కోల్పోయిన రైతుల భూములు భూమికి బదులు భూమి మండల్‌లో గాని జిల్లా ఏరియాలో కానీ కేటాయించాలని మంత్రి వర్యులు శ్రీధర్ బాబుకి వ్యవసాయదారుల పక్షాన మెమొరండం ఇస్తూ న్యాయం చేయాలని కోరడం జరిగింది. రీజినల్ రింగ్ రోడ్‌లో చాలామంది వ్యవసాయదారులు తమ జీవనాధారమైన పంట భూములను కోల్పోవడం జరిగింది పేదలు నిరుపేదలు ఒకటి రెండు ఎకరాల భూమి ఉన్న వాళ్లు కూడా వాళ్ల జీవన భృతి అయిన పంటల భూములను కోల్పోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మరియు హైదరాబాద్ అభివృద్ధి కొరకు రీజినల్ రింగ్ రోడ్డు వేయటం సంతోషదాయకమే హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందితే ప్రతి ఒక్కరికి కూడా ఉపాధి మరియు జీవన భృతి కూడా లభిస్తుంది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగించినందుకు ధన్యవాదాలు కాని పేదలకు నిరుపేదలకు ముఖ్యంగా వ్యవసాయ దారులకు సహాయపడుట వారి జీవనాధారమైన భూమిని లాక్కోవటం జరుగుతుంది. ప్రభుత్వం కూడా వారు పేదల గురించి ఆలోచించాలి. డబ్బులు ఇస్తే డబ్బులు ఖర్చు అయిపోతవి. అందుకుగాను డబ్బులు కాకుండా భూమికి బదులుగా భూమిని జిల్లాలో కానీ మండల ఏరియాలో గాని ప్రభుత్వ భూమి ఉంటే ఒకే లేదంటే నిరుపేదలకు భూములు కొని అయినా సాగు చేసి బ్రతకటానికి తమరు రైతులకు సహాయ పడాలని కోరుచున్నాము. ఈ వినతి పత్రంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మంత్రివర్యులకు విన్నవిస్తూ పూడూరు మండలం వికారాబాద్ జిల్లా మిట్ట కంకల్ గ్రామ రైతులు వచ్చి మాతో విన్నవించుకున్నందుకు మేము ఈ వినతి పత్రం తమరికి సమర్పిస్తున్నాం ఐటి శాఖ అభివృద్ధి తో పాటు అసెంబ్లీ వ్యవహారాలు మీరే చూస్తున్నారు ముఖ్యమంత్రి వర్యులు ఐటి శాఖ అతి సమీపం కావున దయచేసి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి తమరు సలాహయిస్తూ పేద రైతులకు సహాయ పడాలని వాళ్ళ జీవనాధారం అయిన భూమిని తమరు తగిన సహాయ చేయాలని కోరడం జరిగింది మిట్ట కంకల్ గ్రామం రైతులు పూడూరు వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారికి మరియు రీజినల్ రింగ్ రోడ్డు అధికారులకు విన్నవించుకున్నారు అయినా రైతు సంఘాల ద్వారా కూడా ప్రయత్నం చేయాలని మాతో చెప్పడం జరిగింది అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం తప్పక రైతులను వ్యవసాయం చేసుకొని బ్రతకటానికి భూమిని చూపెట్టాలని రామచంద్ర యాదవ్ కోరడం జరిగింది మంత్రివర్యులతో రిక్వెస్ట్ చేస్తూ రోటీ కపడా మకాన్ ఐటి ఎంత అభివృద్ధి చెందిన మన వ్యవసాయం కూడా మరి రోజురోజుకు కుషించుకుపోతుంది. పంట భూములు తగ్గిపోతున్న వి. పంట దిగుబడి తగ్గిపోవుచున్నది భూములు ఏదో ఒక రకంగా ప్రాసెస్‌లో పంట సాగు భూమి తగ్గుతున్నది. అందుకుగాను పేద రైతులకు భూమిని కేటాయించాలని కృష్ణారావు మంత్రి వర్యులను కోరడం జరిగింది ముఖ్యంగా క్యాబినెట్ లో మీరు ముఖ్య భూమిక పోషిస్తున్నారు కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి త్రిబుల్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్ లో కోల్పోయిన భూమి రైతులు తమరి సహాయం కోసం ఆర్తిస్తున్నారు దయచేసి తప్పక పేద రైతులకు నిరుపేద రైతులకు మీరు సహాయం చేయాలని కృష్ణా రావు కోరారు. జిల్లా రైతు అధ్యక్షులు మధు యాదవ్ కూడా పేద రైతులకు ప్రభుత్వం సహాయం చేయాలని మంత్రివర్యులు కోరారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్కే సాయికుమార్ రైతుల కోసం తమరు సహాయం చేయాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది మంత్రివర్యులు శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో



నేను మాట్లాడి అన్ని విషయాలు తెలుసుకుని పేద రైతులకు ఏ విధంగా సహాయ పడగలను రీజినల్ రింగ్ రోడ్డు అధికారులకు సంప్రదించి మీకు తెలియజేస్తామని మంత్రివర్యులు హామీ ఇచ్చారు. బేరి రామచంద్ర యాదవ్ కృష్ణారావు ,మధు యాదవ్ మిట్ట కంకల్ గ్రామ మాజీ సర్పంచ్ మరియు మొర్రి శ్యామ్ కుమార్ రైతు సంగం కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ భీమయ్య భరత్, లక్ష్మీపేట రామచంద్రయ్య కుర్మా లక్ష్మీ పేట భీమమ్మ సర్వే నంబర్ 66 మిట్ట కంకల్ పూడూరు మండల్ లో రోడ్డు హద్దురాళ్ళు వేయడం జరిగింది రైతులు ఆందోళన చెందుతున్నారు మా భూములు పోతే మేము ఎట్లా బతకాలని అంటున్నారు వారికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరుతున్నాం మొర్రి సత్తయ్య, యాదయ్య రైతు సంఘాల సమాఖ్య ముఖ్య భూమికగా ఉన్న ఆర్కే సాయికుమార్ జనరల్ సెక్రెటరీ మధు యాదవ్ రైతు సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి చేయడం హేయమైన చర్య

**ఆంధ్రా గుండాలతో అరికెపూడి దాడులకు పాల్పడటం పై ఆగ్రహం**

**సంస్కార హీనుడు అరికెపూడి గాంధీ**

**బారాస నేత రవీందర్ యాదవ్**

**ప్రజాప్రతినిధిగా ఉంటూ మాట్లాడాల్సిన మాటలు అవేనా అని దుయ్యబట్టారు**

**ప్రజలు అందుకేనా గెలిపించింది..?**

**నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తాట తీస్తాం అని హెచ్చరించారు**

**బ్రోకర్లు ఎవరో ప్రజలకు తెలుసని స్పష్టం చేశారు**

**అరికెపూడికి దమ్ముంటే రాజీనామా చేసి మాట్లాడాలని సవాల్ విసిరారు**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని ఊసరవెల్లిలా మాటలు మార్చుతున్నారని మండి పడ్డారు. ఎమ్మెల్యే అరికెపూడిపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం ఎత్తారు. బీఆర్ఎస్



ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ఆంధ్రా గూండాలను దాడికి ఉసి గొల్పిన అరికెపూడి గాంధీ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. బూతులతో పాడి కౌశిక్ ను తిట్టారని, అదే మాటలు తాము అనలేక కాదని, తమకు సంస్కారం ఉంది అని వెల్లడించారు. అరికెపూడి గాంధీ ఓ సంస్కార హీనుడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో చేరింది వాస్తవాం కాదా..? అని నిలదీశారు. మగాడిలా రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. భారాసలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి చెప్పేవన్నీ శ్రీరంగ నీతులు చేసేవన్ని సవట పనులు అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారాస నేతలను నోటికి ఏది వస్తే అది అంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గురువారం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఓ ప్రజాప్రతినిధిగా ఉంటూ మాట్లాడాల్సిన మాటలు అవేనా అని గాంధీని ప్రశ్నించారు. అరికెపూడికి కొంచెం సంస్కారం ప్రసాధించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. శేరిలింగంపల్లి ప్రజలకు ఇప్పుడిప్పుడే నీ బుద్ధి తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ లో చేరిన నువ్వు ప్రతిపక్ష పార్టీపలో ఉన్నట్లు ఎలా అవుతుందని నిలదీశారు. ముందు శేరిలింగంపల్లి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కోరారు. ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని ధ్వజమెత్తారు. భారాసను విమర్శించే అర్హత అరికెపూడి గాంధీకి లేదని రవీందర్ యాదవ్ అన్నారు. గులబీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. బ్రోకర్ లు ఎవరో శేరిలింగంపల్లి ప్రజలకు బాగా తెలుసని వెల్లడించారు. త్వరలోనే తగిన బుద్ధి చెప్పేందుకు భారాస కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని రవీందర్ యాదవ్ అన్నారు.


## ఘనంగా హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

### రక్తదానం ప్రాణదానంతో సమానం

### పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి... రక్తదానం ప్రాణదానం తో సమానమని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తెలిపారు. గురువారం హోఫ్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూఫ్ చైర్మన్ కొండ విజయ్ కుమార్, ఎమ్మెల్యే గాంధీ, మిత్రులు, అభిమానుల సమక్షంలో కేకును కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ రక్తదాన శిభిరంలో సుమారు 100 మంది స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేశారు. అనంతరం పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానం తో సమానమని, అందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ముఖ్యంగా హోఫ్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని హెూఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే హెూప్ ఫౌండషన్ ఆధ్వర్యంలో నిరంతరం పేదలకు, విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందజేయడం చాలా గొప్ప విషయమన్నారు. ముమ్ముందుకు కొండ విజయ్ కుమార్ పేదలకు తన సేవలను ముమ్ముందుకు ఇలానే కొనసాగించాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అనంతరం హెూఫ్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తన జన్మదినాన్ని పురస్కరించుకుని హెూఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు




చేసిన రక్తదాన శిభిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే తన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులకు, అలాగే మిత్రులు, అభిమానులు అందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, నాయకులు మల్లికార్జున్ శర్మ, మిద్దెల మల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు కరుణాకర్ గౌడ్, లక్ష్మారెడ్డి, బాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కాశినాథ్, శాంతి భూషణ్ రెడ్డి, ఘూలి కృష్ణ, మహిపాల్ రెడ్డి, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మారం వెంకట్, రాజశేఖర్, మారం ప్రసాద్, పుట్ట వినయ్ కుమార్, బిక్షపతి సాగర్, శంకర్ ముదిరాజ్, శర్పుద్దీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ 30 రోజుల హుండీ ఆదాయం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ 30 రోజుల హుండీ ఆదాయం రూ.1కోటి 82లక్షల 33 వేల710 రూపాయిలు బంగారం150 గ్రాముల 500 మిల్లి గ్రాములు వెండి14 కిలోల700 గ్రాములు హుండీ లెక్కింపు నందు ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏఈఓ లు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది తో పాటుగా శివరామకృష్ణ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారనీ తెలిపారు.

## యువకుడు అదృశ్యం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

బండ్లగూడ నేతాజీ నగర్ కు చెందిన మున్నూరు శ్రీకాంత్ తండ్రి సాంబయ్య వయస్సు 25 సంలు గత కొంత కాలంగా మానసిక రుగ్మతతో బాధ పడుతూ ఎర్రగడ్డ హాస్పిటల్ మందులు వాడుతున్నారు తేదీ 07.09.2024 నాడు రాత్రి 10.00 గంటలకు శ్రీకాంత్ తన తల్లి చంద్రకళ ఇద్దరూ భోజనం తరువాత పడుకున్నారు, మధ్యరాత్రి శ్రీకాంత్ తన తల్లి కి చేప్పకుండ ఇంట్లో నుండి బయటికి వెళ్లి మళ్లి తిరిగి రాలేదు తేదీ 10.09.2024 నాడు శ్రీకాంత్ తన తల్లి కి ఫోన్ చేసి తిరుపతి కి వచ్చాను అని చెప్పినాడు, ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండడం మరియు ఇంతవరకు ఇంటికి రాకపోవడం తో తన తల్లి చంద్రకళ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది.

## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మందమర్రి చెరువు స్థలంలో అక్రమ నిర్మాణాలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రాన్ని సమర్పించిన బీఎస్పీ నాయకుడు రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని ఊరు మందమర్రి గ్రామానికివేళ్ళు మార్గంలో ఉన్న చెరువు స్థలంలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. నిర్మాణాలు తొలగించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. రాజేంద్రప్రసాద్ వెంట బోర్లుకుంట రాజలింగు, శ్రీనివాస్, విశ్వనాథం తదితరులు ఉన్నారు.

పేకాటలో పట్టుబడిన ప్రజాబంధువులు..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో గురువారం రాత్రి జరిగిన టాస్క్ ఫోర్స్ మెరుపు దాడితో పలు రాజకీయ పార్టీలు, ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రామగుండం పోలీస్ కమిషనరేట్ విడుదల చేసిన ప్రకటన మేరకు. పట్టణంలోని పాత బస్టాండ్ రాజీవ్ నగర్ ప్రాంతంలో బిఅరెస్ నాయకుడు వెంకటేష్ ఇంట్లో కాంగ్రెస్ నాయకులైన రాజు, అనిల్ కుమార్, శంకర్, రవి కుమార్, సత్యం, రవి కిరణ్, సంతోష్ లు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు వెల్లడించారు. పట్టుబడిన వ్యక్తుల పై స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అనంతరం ఎమ్మార్వో ఎదుట బ్యాండోవర్ చేసినట్లు తెలిపారు.